


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 05-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 257 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏపీఎండీసీ ద్వారా
# ఇసుక విక్రయాలు

- తక్కువ ధరకే ఇసుక
- కలెక్టర్లకే పర్యవేక్షణా బాధ్యతలు
- రీచ్‌లవద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- ఒక యాప్, వెబ్ పోర్టల్‌కు ప్రణాళికలు
- అక్రమ తరలింపుపై కఠిన చర్యలు
- అధికారులకు జగన్ అదేశాలు..!



అమరావతిః ఏపీలో ఇసుక విక్రయాలు..అక్రమ రవణా అరికట్టటం పైన ముఖ్యమంత్రి జగన్ కీలక ఆదేశాలు జారీ చేసారు. రెండు నెలల్లోగా ఇసుక విధానం పూర్తి స్థాయిలో పారదర్శకంగా రూపొందించాలని సీఎం నిర్దేశించారు. అప్పటి వరకు ఏపీలో ఇసుక విక్రయాల బాధ్యతలను ఏపీఎండీసీకి అప్పగించాలని నిర్ణయించారు, ప్రస్తుతం లభిస్తున్న ధరల కంటే తక్కువ దరకే ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. సెప్టెంబర్ 5వ తేదీ నుండి కొత్త ఇసుక విధానం అమలయ్యేలా చూడాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

**తక్కువ దరకే ఇసుక..**

ఏపీలో ఇసుక అక్రమ రవాణా నిరోధానికి.. సామాన్యులకు ఇసుక అందుబాటులో తేవటం పైన ముఖ్యమంత్రి జగన్ అధికారులకు పలు సూచనలు చేసారు. అందులో భాగంగా ఇక నుండి రాష్ట్రంలో ఏపీఎండీసీ ద్వారా ఇసుకను విక్ర యించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం లభిస్తున్న రేట్లకన్నా తక్కువ రేట్లకే ఇసుకను అందించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడా ఇసుక విషయంలో అవినీతి లేకుండా.. ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా.. పర్యావరణాన్ని పరిరక్షించేలా పారదర్శక విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొత్త ఇసుక విధానం వచ్చే సెప్టెంబర్ 5వ తేదీ నాటికి రూపొందించి.. అదే రోజు నుండి అమలు చేయాలని నిర్దేశించారు. ఇసుక రీచ్‌ల వద్ద స్టాక్‌యార్డులు, నగరాలు, పట్టణాల్లో అదనపు స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇసుకరీచ్ నుంచి స్టాక్‌యార్డు వద్దకు తరలింపునకు ఒక రశీదు తప్పని సరిగా ఇవ్వాలని ఆదేశించారు. అదే విధంగా.. రీచ్‌లవద్ద సీసీ కెమెరాల ఏర్పాటు.. వే బ్రిడ్జిల ద్వారా లెక్కింపు చేయాలని డిసైడ్ అయ్యారు.

**కస్టమర్‌కు చేరేవరకూ ఇలా..**

రీచ్‌లవద్ద, స్టాక్‌యార్డుల వద్ద అక్రమాలను అడ్డుకునేందుకే ఈ చర్యలు తీసుకోవాలని జగన్ సూచించారు. ఇసుక తవ్వకాలు, తరలింపులో వాడే వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి చేయాలన్నారు. మాఫియాకు..అక్రమాలకు.. అవకత వకలకు.. కల్తీలకు దారితీయకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఎక్కడైనా ఇసుక అక్రమ తవ్వకాలకు పాల్పడినా.. అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకొనేలా వీరిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరించాలని

తరువాయి 2లో..

# అల్లూరి సేవలు మరవలేనివి

- అల్లూరి ఉద్యమాలు స్ఫూర్తిప్రదాయం
- ఉచిత రక్తదాన శిబిర నిర్వహణ
- పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు



విశాఖ సిటీః అల్లూరి సీతారామరాజు 122 వ జయంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో సీతమ్మధార జక్షన్ లో అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా అల్లూరి విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు నిర్వహించిన ఉద్యమాలు ఎన్నటికీ ప్రజలు మరవలేరని అలాంటి నాయకుల త్యాగాల ఫలితంగా ఈ రోజు ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛా వాయువులు పీల్చగలుగుతున్నామని అన్నారు. అనంతరం క్షత్రీయ యూత్ ఆధ్వర్యంలో క్షత్రీయ కల్యాణ మండపంలో జరిగిన రక్త దాన శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు, రాష్ట్ర కార్యదర్శి చొక్కాకులు వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి సత్తిరామక ృష్ణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, గుంటూరు నరిసింహమూర్తి, క్షత్రీయ పరిషత్ చైర్మన్ మురళిక ృష్ణ రాజు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అద్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# 13న తిరుమలకు రాష్ట్రపతి రాక

తిరుమల: ఈ నెల 13న తిరుమలకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రానున్నారు. 14న ఉదయం వీఐపీ ప్రారంభ దర్శనంలో స్వామి వారిని దర్శించుకోనున్నారు.

రాష్ట్రపతి రాక సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.






## ప్రాంతీయ భాషలోనే
# బ్యాంకు ఉద్యోగాల రాత పరీక్ష

**నిరుద్యోగులకు కేంద్రం శుభవార్త .. కేంద్ర మంత్రి సీతారామన్**



న్యూఢిల్లీ: ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటూ పరీక్షలు రాసేందుకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఇక నుంచి గ్రామీణ బ్యాంకుల్లో ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలను 13 ప్రాంతీయ భాషల్లో కూడా నిర్వహించనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రకటించారు. హిందీ, భాషల్లోనే పరీక్షలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని.. అందుకే ప్రాంతీయ భాషల్లో కూడా పరీక్షలు నిర్వహించాలని దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు డిమాండ్ చేశారు. ఇన్నాళ్లకు ప్రాంతీయ భాషల్లో పరీక్షలు నిర్వహిస్తే బాగుండన్న అభ్యర్థుల కల కేంద్ర మంత్రి ప్రకటనతో నెరవేరింది. ఆంగ్లంతో పాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, కొంకణి, మలయాళం, మణిపురి, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ, తెలుగు, ఉర్దూ భాషల్లో ఈ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించనున్నారు.

గ్రామీణ బ్యాంకుల్లో ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలను ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తూ వచ్చారు. కేవలం ఆంగ్లం, హిందీ

## ఏపీ గ్రూప్ 1 మెయిన్స్
# పరీక్ష తేదీలు ఖరారు



అమరావతి: రాష్ట్రంలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల తేదీలను ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ 12 నుంచి 23 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్టు వెల్లడించింది. డిసెంబర్ 12, 13, 15, 17, 19, 21, 23 తేదీల్లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపింది. ఏడు పేపర్లుగా ఈ పరీక్షలు నిర్వహించనున్నట్టు అధికారులు స్పష్టంచేశారు. 169 పోస్టుల భర్తీకోసం రాష్ట్రవ్యాప్తంగా మే 26న ఏపీపీఎస్సీ గ్రూప్ 1 (స్క్రీనింగ్ టెస్ట్) నిర్వహించిన విషయం తెలిసిందే.

## పరువు నష్టం కేసులో రాహుల్‌కు బెయిల్

ముంబై: ఆర్ఎస్ఎస్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరైంది. సీనియర్ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్యకేసులో ఆర్ఎస్ఎస్ - బీజేపీలపై రాహుల్ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ సంస్థ సిద్ధాంతాలతో సంబంధమున్నవాళ్లే ఆమెను హత్య చేశారని రాహుల్ ఆరోపించారు. దీనిపై ఆర్ఎస్ఎస్ కార్యకర్త కోర్టుకు వెళ్లగా.. శుక్రవారం రాహుల్ విచారణకు

తరువాయి 2లో..

# ఏపీ జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులు వీరే!

అమరావతి: ఏపీలోని 13 జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ పథకాలతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇన్‌ఛార్జ్ మంత్రులు పర్యవేక్షించనున్నారు.

**జిల్లా .. ఇన్‌ఛార్జ్ మంత్రి పేరు**

శ్రీకాకుళం- వెల్లంపల్లి శ్రీనివాస్,
విజయనగరం- శ్రీరంగనాథరాజు
విశాఖపట్నం- మోపిదేవి వెంకటరమణ
తూర్పుగోదావరి- ఆళ్ల నాని
పశ్చిమగోదావరి- పిల్లి సుభాష్ చంద్రబోస్, కృషా- కురసాల కన్నబాబు
గుంటూరు- పేర్ని నాని
ప్రకాశం- అనిల్‌కుమార్ యాదవ్
నెల్లూరు- మేకతోటి సుచరిత
కర్నూలు- బొత్స సత్యనారాయణ
కడప- బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
అనంతపురం- పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
చిత్తూరు- మేకపాటి గౌతంరెడ్డి




# మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతాం : ప్రత్యేక అధికారి,కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం : విజయనగరాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతామని, మౌళిక వసతులు మెరుగు పరిచేందుకు కృషి చేస్తామని నగరపాలక ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. గురువారం విజయనగరం కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలోని పరిసరాలను పరిశీలించారు. కార్యాలయంలో పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంపై తనకు పూర్తి అవగాహన ఉన్నందున ప్రత్యేకాధికారిగా పట్టణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. విజయనగరం పట్టణాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఖాళీ స్థలాల్లో, పాఠశాల, కళాశాల ప్రాంగణాల్లో, ఆఫీసుల్లో భారీస్థాయిలో మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ మొక్కకు టీగార్డ్ ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. పట్టణంలోని రోడ్లు విస్తరణ పనులను వేగవంతం చేస్తామన్నారు. పందులు, కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో పనులను వేగవంతం చేయడానికి తగినంతగా వనరులు, సిబ్బందిని సమకూర్చుకోవాల్సి ఉందన్నారు. పారిశుద్ధ్యాన్ని మెరుగు పర్చడం, వీధులు పేర్లు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయడం, పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చేయడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. జిల్లాకు చెందిన బొత్స సత్య నారాయణ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖను నిర్వహించడం సానుకూలాంశమన్నారు. మంత్రి సూచనలు, సలహాలతో పట్టణంలో మౌళిక వసతులు మెరుగు పరిచేందుకు కృషి చేస్తామన్నారు. విజయనగరం కార్పొరేషన్‌కు ప్రత్యేకాధికారిగా తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవితో తనపై మరింత బాధ్యత పెరిగిం దన్నారు. విజయనగరం పట్టణంపై తనకు పూర్తి అవగాహన ఉన్నందువలన, ప్రత్యేకాధికారిగా పట్టణాభివృద్ధికి మరింత సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. పట్టణాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, ప్లాస్టిక్ నియంత్రణ, కాలుష్యం తగ్గించడం తదితర అంశాల్లో ప్రజల సహకారం అవసరమన్నారు. పట్టణంలోని అన్ని వర్గాల వారితో సమావేశాలు ఏర్పాటు చేసి పట్టణాభివృద్ధికి వారి సలహాలు, సూచనలను తీసుకుంటామన్నారు. పట్టణంలోని చెరువుల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. విజయ నగరం ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తాను ఒక సేవకుడిగా పనిచేసి ప్రతీ ఒక్కరి హృదయంలో స్థానం సంపాదించడమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, ఎంఇ మత్స్య రాజు, ఎంహెచ్‌ఓ డా.ప్రణీత, సీనియర్ అసిస్టెంట్‌లు భాస్కరరావు, రమేష్‌రాజు, భారతి, సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఏపీఎండీసీ ద్వారా ఇసుక విక్రయాలు

ఆదేశించారు. రెండు నెలల కాలంలో ఇసుక రవాణా వాహనాల గుర్తింపు, వాటికి జీపీఎస్ అమరిక, ఇతర సాంకేతిక సన్నాహాలు, వే్‌బ్రిడ్జి, సీసీ కెమెరాల ఏర్పాటు, స్టాక్‌యార్డుల ఏర్పాటు పూర్తిచేయాలని సీఎం సూచించారు. ఇసుక వినియోగ దారులకోసం ఒక యాప్, వెబ్ పోర్టల్‌ను తయారు చేయాలని నిర్ణయించారు. కొత్త ఇసుక విధానం అమల్లోకి వచ్చేంతవరకూ ఇసుక అందించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించారు. రెండునెలల్లోగా అదనపు రీచ్‌లను గుర్తింపు, డిమాండ్‌కు తగినట్టుగా ఇసుకను అందించాలని సూచించారు.

## పరువు నష్టం కేసులో రాహుల్‌కు బెయిల్

హాజరయ్యారు. వాదనల అనంతరం రాహుల్‌కు రూ. 15 వేల పూచీకత్తుతో కూడిన బెయిల్ మంజూరయ్యింది. మాజీ ఎంపీ ఏక్నాథ్ గైక్వాడ్ రాహుల్‌కు హామీ ఇచ్చారు.

# ఆధార్ సవరణ బిల్లుపై లోక్‌సభలో రచ్చ!

న్యూఢిల్లీ: అధికార, విపక్ష సభ్యుల విమర్శలు, ప్రతివిమర్శల మధ్య ఆధార్ సవరణ బిల్లు 2019పై ఇవాళ వాడివేడిగా చర్చ మొదలైంది. ఇటీవల కేంద్ర కేబినెట్ ఆమోదించిన ఈ బిల్లును సమాచార, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి రవి శంకర్ ప్రసాద్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీని ప్రకారం సంబంధిత వ్యక్తుల అనుమతితో అథెంటికేషన్ ద్వారా గానీ, ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ ద్వారాగానీ ఆధార్ నంబర్‌ను స్వచ్ఛందంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఆధార్ కార్డు ద్వారా లబ్ధిదారులకు నేరుగా పథకాలు అందించడం ద్వారా ప్రభుత్వానికి రూ.7.48 లక్షల కోట్లు ఆదా అయ్యాయని మంత్రి రవి శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. దళారులు కాజేస్తున్న ఈ సొమ్ములను కాపాడుకోగలిగామన్నారు.

2016 ఆధార్ చట్టాన్ని సవరిస్తూ తాజాగా ప్రవేశపెట్టిన ఈ బిల్లుతో... కేంద్రం మార్చిలో జారీచేసిన ఆర్డినెన్సు చట్టం రూపుదాల్చుకోనుంది. దీంతో పాటు ఇండియన్ టెలీగ్రాఫ్ చట్టం 1985, అక్రమ లావాదేవీల నిరోధక చట్టం 2002 కూడా సవరణలకు నోచుకోనున్నాయి. ఆధార్ చట్టంలో సవరణల ద్వారా ఓ పిల్లాడికి 18 ఏళ్లు నిండిన తర్వాత కావాలంటే తన ఆధార్ నంబర్‌ను రద్దు చేసుకునేందుకు వీలు కలుగుతుందని రవిశంకర్ పేర్కొన్నారు. దేశంలో మొత్తం 130 కోట్ల మందికి గానూ ప్రస్తుతం 123 కోట్ల మందికి ఆధార్ కార్డులు ఉన్నాయన్నారు. ఇప్పటికే 69.38 కోట్ల మొబైల్ ఫోన్‌లు ఆధార్‌తో అనుసంధానం అయ్యాయన్నారు. బ్యాంకు ఖాతాల విషయానికొస్తే.. 65.91 కోట్ల బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం అయ్యిందని మంత్రి పేర్కొన్నారు.

కాగా కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఆధార్ కార్డును ఉపయోగించుకుంటూ కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని కాంగ్రెస్ లోక్‌సభా పక్ష నేత అధిర్ రంజన్ చౌదరి ఎద్దేవా చేశారు. ప్రభుత్వం మాటిమాటికీ ఆర్డినెన్సులు తెచ్చి పబ్బం గడుపుకుంటోందంటూ విమర్శించారు. దీనికంటే ముందు ప్రభుత్వం సమాచార భద్రత బిల్లు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పౌరుల గోప్యతకు కేంద్రం ఏమాత్రం ప్రాముఖ్యత ఇవ్వడం లేదంటూ చౌదరి దుయ్యబట్టారు. మరోవైపు పౌరుల గోప్యతా హక్కుకు భంగం కలిగిస్తున్న ఆధార్ సవరణ బిల్లును తాము వ్యతిరేకిస్తున్నట్టు డీఎంకే పేర్కొంది. దీని వల్ల ప్రయివేటు కంపెనీలు ప్రజల డేటాలోకి చొరబడే అవకాశం ఉందని.. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది పూర్తి వ్యతిరేకమని డీఎంకే ఎంపీ బి రవికుమార్

## మంత్రి మోపిదేవిని కలిసిన ఎమ్మెల్యే అధీప్, సిఇసి సభ్యులు పైలా



పరవాడ : రాష్ట్ర పశుసంవర్ధకశాఖా మంత్రి మరియు విశాఖపట్నం ఇంచార్జిమంత్రివర్యులు మోపిదేవి వెంకటరమణను గురువారము విజయవాడలో పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీఫ్ రాజు, వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరము అదీప్‌రాజు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం అభివ ృద్ధికై తమవంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో...

వీళ్ళు వెంట వైసీపీజిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైసీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ సిరపురపు అప్పల నాయుడు, రొంగలి అప్పలనాయుడు తది తరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణ ప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం 7 గంటలకు స్నపనము, అభిషేకం గావించారు. అనంతరం 10 గంటలకు దేవాలయం ప్రధాన అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారామ కళ్యాణం జరిగింది. ఈ ఉత్సవంలో ప్రాంగణం సీఈఓ టి ఎల్ ఎన్ మూర్తి, పాలనాధికారి ఉమామహేశ్వరరావు, శ్రీనివాస రాజు, ఎం వి రమణ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దోగాసరం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాయి పేరును నామకరణం చేయాలి

### అల్లూరి సీతారామరాజు జన్మదిన వేడుకల్లో సనపల బంగారురాజు



మాధవధార : భోగాపురంలో నిర్మించనున్న విమానాశ్రయానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరును నామకర ణం చేయ్యాలని మాధవధార జివిఎంసి పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ సనపల బంగారు రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ ధార జివిఎంసి పాఠశాలలో అల్లూరి సీతారామ రాజు జన్మదినం సంద ర్భంగా విద్యార్థిని, విద్యార్థులతో కేకను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం ప్రాణాలనే ఫలంగా పెట్టిన ఘనత ఆయన కే చెందుతుందని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వనికి కంటి మీద కునుకు లేకుండా చేస్తారని అన్నారు. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ప్రజలకు పెడుతున్న కష్టాలను చూడాలేక బ్రిటిష్ వాళ్ళపై దండెత్తి మన్యం ప్రజలను కాపాడేరని అన్నారు. అటువంటి మ హెరాన్నత మైన నాయకుడు పేరును బోగాపురం విమానాశ్రయానికి నామకరణం చేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు, మాధవధార జివిఎ రాసి పాఠశాల ప్రధానోపాద్యాయులు జి.బ్రాహ్మజీ, ఉపాధ్యాయులు పి సంజీవమ్మ, ఎ. హైమా, పి.రజనీ, నగర తెలుగు యువత కార్యదర్శి మూల రాము, అర్గనైజింగ్ కార్యదర్శి పేదాద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల్లో ఆనందవేదిక



విజయనగరం: జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం నుంచి ఆనందవేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కేలండర్‌ను విడుదల చేశారు. ఉదయం 9 గంటల.15 నిమిషాల నుండి 9గంట 45 నిమిషాల వరకు మైండ్ ఫిట్‌నెస్, కధలు, నృత్యాలు, భావ వ్యక్తీకరణ ఇతర అంవాలతో విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తారు.

ప్రణాళికాబద్ధంగా అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమం తప్పక అమలు చేయాలని ఆదేశించారు. గురువారం వివిధ మున్సిపల్ పాఠశాలలను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. అలాగే పాఠశాల కో-ఆర్డినేటర్లు బి.హరీష్, వి.సంపూర్ణలత, కె.రాము పరిశీలన చేశారు.

## భారతదేశ కీర్తికి ప్రతీక జాతీయపతాకం

**- గుమ్మలూరి విశాలాక్షి**



విజయనగరం: భారతదేశ కీర్తికి ప్రతీక మన జాతీయ పతాకం అని నా ఊరు విజయ నగరం సంస్థ వ్యవస్థాపకురాలు గుమ్మలూరి విశాలాక్షి అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉడాకాలనీ మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పింగళి వెంకయ్య వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడుతూ భారత జాతీయ పతాక రూపశిల్పి వెంకయ్య జెండా రూపకల్పనలో రవీంద్రనాథ్ ఠాగూర్, బాలగంగాధర తిలక్, దాదాబాయి నౌరోజీ వంటి ప్రముఖుల సలహాలను తీసుకున్నారని, 1916లో ఎ నేషనల్ ఫ్లాగ్ ఫర్ ఇండియా అనే పుస్తకాన్ని రాసారని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలో గల రంగుల విశిష్టత గురించి, జాతీయ జెండా గొప్పతనం గురించి విద్యార్థులకు అవగాహన కల్గించారు. విద్యార్థులు అందరూ దేశభక్తిని అలవరుచు కోవాలని, స్వాతంత్ర్యసమరయోధుల జీవిత చరిత్రలను చదివి అవగాహన చేసుకోవాలని సూచించారు. అనంతరం సమితి అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్, ఉపాధ్యక్షులు పిన్నింటి సూర్య నారాయణ లతో కలసి విశాలాక్షి పాఠశాలలో గల విద్యార్థు లందరికీ నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ కళావతి, పాఠశాల ఉపాధ్యాయిని తేజస్విని, ఎన్‌వివి సంస్థ ప్రతినిధులు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కేడిపేటలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

### - అల్లూరి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి - నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు





గొలుగొండ : గొలుగొండ మండలం కేడిపేటలో గురువారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఆర్డీవో ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా ఆర్డీవో అల్లూరి సమాధులకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం తల్లి నారాయణమ్మ, అల్లూరి కాంస్య విగ్రహంకు పూలమాలతో నివాళ్లు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. అమాయక గిరిజనుల విముక్తి కోసం బ్రిటిష్ సైన్యంతో పోరాడి ప్రాణాలు అర్పించిన అల్లూరిని ప్రతీ భారతీయుడు గుర్తించుకోవాలన్నారు. ఎన్నో సాయిద పోరాటాలు చేసిన అల్లూరి స్పూర్తి ప్రతీ ఒక్కరిలో ఉండాలని తెలిపారు. 27 ఏళ్ల చిరుప్రాయంలో దేశం కోసం ప్రాణాలు అర్పించడం చాలా గొప్ప విషయంగా భావించారు. అనంతరం అల్లూరి, గంటందొర కుటుంబ వారసులతో పాటు ప్రధాన అనుచరుడు మల్లు దొర మునిమనవుడు బోడి దొరను ఘనంగా సన్మానం చేశారు. అంతేకాకుండా వారిని ఆర్థికంగా ఆదుకోవాలని వక్తులు కోరినప్పుడు స్థానిక వైసిపి నాయకులు చిటికెల భాస్కరనాయుడు రూ.5వేలు, సుర్ల గిరిబాబు రూ.2,500, లింగంపేట యువకులు రూ.5116 పాటు సుమారు రూ.30వేల ఆర్థిక సహకారం దాతలు అందించారు. అల్లూరి జయంతి కార్యక్రమంలో నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గన్నారు. థింసా, దేశభక్తి గీతాలు, యోగా వంటి విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రధానంగా అల్లూరి వేషధారణలో విద్యార్థులు అనేక ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ శిరీషారాణి, తహశీల్దార్ చలమయ్య, ఎంపిడిఒ రవికుమార్, ఎంఇఒ అమృతకుమార్, మండల ప్రత్యేకాధికారి గోపిమోహన్, వైసిపి నాయకులు లెక్కల సత్యనారాయణ, లగుడు మురళీ, పెద్ది రాజు, పాము రాజు, కిలపర్తి పెద్దిరాజుతో పాటు అధికారులు, వైసిపి నాయకులు, యువకులు పాల్గొన్నారు. అదే విధంగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అల్లూరి సమాధులకు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి పార్కులో పని చేస్తున్న కూలీలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, గొలుగొండ మాజీ ఎంపిపి సుర్ల లక్ష్మినారాయణ, ఇతర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## షిప్‌యార్డ్ విశ్రాంతి ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలి



ములగాడ: మల్కాపురం సిఐటియు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సభలో షిప్ యార్డ్ విశ్రాంత ఉద్యోగులు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు బి సత్యానందరావు డిమాండ్ చేశారు పలువురు నాయకులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం విశ్రాంతి ఉద్యోగులకు రావలసిన గ్రాడ్యూటీ లీవ్ ఎన్కాష్మెంట్ బకాయిలు చెల్లించకుండా పలు దఫాలుగా ఫిర్యాదులు చేసిన ఫలితం లేకపోయిందని షిప్ యార్డ్ యాజమాన్యం మొండివైఖరినే నిరసిస్తున్నామని ఈ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దృష్టికి తీసుకెళ్తానని అదేవిధంగా పార్లమెంటు సభ్యులైన ఎంవివి సత్యనారాయణ కలిసి మా గోడును వినిపిస్తామని అదే విధంగా ఈ నెల 12వ తేదీ దీప్ యార్డ్ గేటు వద్ద అన్ని ట్రేడ్ యూనియన్ నాయకులతో మహా ధర్నా నిర్వహిస్తామని తుంపాల తాతారావు అన్నారు ఈ కార్యక్రమంలోకుమార్ మంగళం మాత సన్యాసి రావు వెంకట రమణవెంకటరమణ మరియు విశ్రాంత ఉద్యోగులు సుమారు 150 మంది పాల్గొన్నారు.

## క్షత్రియ యూత్ పరిషత్ మెగా రక్తశిబిరం

విజయనగరం: అల్లూరి 122వ జయంతి సందర్భంగా స్థానిక క్షత్రియ కళ్యాణ మండపంలో క్షత్రియ యూత్ పరిషత్ గురువారం రకతదాన శిబిరం నిర్వహించించి. ఈ సందర్భంగా ముందుగా మిమ్స్ హస్పటల్స్ అధినేత అల్లూరి మూర్తిరాజు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రక్తదానం పట్ల అపోహల వీడాలని ఆయన తెలిపారు. ముందుగా వారు రకతదానాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. వారితో సహా 102 మంది రకతదానం చేశారు. ఈ కార్యక్రమంలో పిషత్ అధ్యక్షులు పి.వి.నరిసింహరాజు, కార్యదర్శి ఓ.రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



చోడవరం: మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు 122వ జయంతి వేడుకలు మండలంలో పలు చోట్ల గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని నర్సాపురం కె.జి.బి.విలో పాఠశాల ప్రత్యేక అధికారిణి పద్మావతి ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరికి ఘన నివాళు లర్పించారు.అనంతరం సోషల్ సి.ఆర్.టి. రత్నకుమారి అల్లూరి జీవిత విశేషాలు, పోరాట ప్రతిమపై విద్యార్థినిలకు వివరించారు.గోవాడ గ్రామంలో వై.సి.పి నాయకులు ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.

అనంతరం పేదలకు వస్త్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పప్పల జయదేవ్, బేహరా సత్యారావు, పి.ఎస్.నాయుడు, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, స్థానిక అల్లూరి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. చోడవరం ఏఐటియుసి. కార్యాలయం వద్ద అల్లూరి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి అప్పలరాజు, అయితిరెడ్డి సత్యనారాయణ, బండారు అర్జునరావు, నేమాల నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లాకు అల్లూరి పేరు పెట్టాలి



డాబాగార్డెన్స్ : రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గం ప్రాతిపదికన కొత్తగా ఏర్పాటు చేస్తున్న జిల్లా కు అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చెయ్యాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ కోరారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లోగల అల్లరి విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంకి లోపుట్టి తన అమ్మమ్మ గారి స్వగృహం లోపుట్టిన అల్లూరిని కొయ్యూరు మండలం మంపలో పట్టుకొని రాజేంద్రపాలెంలో కాల్చి చంపారని మృత దేహాన్ని ప్రజలు తీసు కొచ్చి గోలుగొండ లో దహన సంస్కహారాలు నిర్వహించారని అటువంటి గొప్ప స్వాతంత్ర పోరాట యోధుడినికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అల్లూరి సీతారామరాజు జన్మస్థలం పాండ్రంకి ని,గోలుగొండ లో ఉన్న అల్లూరి పార్క్ ని పర్యాటకులను ఆకర్షించేలా అభివ ృద్ధి పనులు ముమ్మరంగా చెయ్యాలని కోరారు. నగర కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు మాట్లాడుతూ ఎటువంటి మారణఆయుధాలు లేకుండా అమాయక గిరిజనులను చైతన్య వంతులను చేసి రెండు సం"పాటు బ్రిటిష్ సామ్రాజ్య వాదులను గడ గడ లాడించి మా దేశాన్ని మేమే పరిపాలించుకుంటామని పోరు సల్పిన గొప్ప దేశ భక్తుడని దేశ స్వాతంత్రం కోసం 27 సంయుక్త వయస్సు లొనే ఆంగ్లేయులు పొట్టన పెట్టుకున్నారని అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎ. విమల, నగర కార్యవర్గ సభ్యులు పైలా ఈశ్వరరావు, నాయకులు టి.ఎస్. సుకుమారన్,కె.సుబ్బరాజు,జి. కాసులరెడ్డి, కె.లక్ష్మణరావు,పి. శ్రీనివాసరావు, ఎ. ఆదినారాయణ,కె.తవిటిరాజు, ఎన్.అప్పన్న, ఎస్.కె.రజాక్,ఎన్. బి.మూర్తి,రాంప్రభు,లక్షణరావు తదితరులతో పాటు సీపీఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అల్లూరికి నివాళులర్పించారు.

# చెట్ల పెంపకంతో కాలుష్య నివారణ

## మహావీర్ ఇంటర్నేషనల్ లేడీస్ క్లబ్ చైర్ పర్సన్ ఫ్యాన్సీ జైన్

డాబాగార్డెన్స్: చెట్ల పెంపకంతో కాలుష్యాన్ని నివారించి మానవాళికి చక్కటి ఆక్సిజన్ ను అందించవచ్చునని మహావీర్ ఇంటర్నేషనల్ లేడీస్ క్లబ్ చైర్ పర్సన్ ఫ్యాన్సీ జైన్ పేర్కొన్నారు. శు క్రవారం సరస్వతి పార్క్ లో క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని లేడీస్ క్లబ్ సభ్యులు చేపట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా తమ ఇంటి వద్ద పెంచుకోవాలన్నారు. చెట్ల ద్వారా అందరికీ చక్కటి ఆరోగ్యానికి అవసరమైన స్వచ్ఛమైన గాలి లభిస్తుందని వారు పేర్కొన్నారు. తమ మహావీర్ ఇంటర్నేషనల్ క్లబ్ తరఫున ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ప్రీతి కౌశిక్, సునీత ,మౌనిక, మమత, నీలు తదితరులు పాల్గొన్నారు.

# 6నుంచి బిజెపి సభ్యత్వాల నమోదు

రోలుగుంట: మండలంలో ఈ నెల 6 నుంచి బిజెపి సభ్యత్వాల నమోదు చేపట్టనున్నట్లు ఆ పార్టీ నాయకులు చవ్వాకుల భాస్కరరావు, పచ్చిగొళ్ల ఈశ్వరరావు తెలిపారు.

ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. భారతీయ జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్‌ప్రకాష్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని ఆ రోజు నుంచి సభ్యత్వాల నమోదు చేపట్టాలని పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ఆగస్టు 11వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అందుబాటులో లేని వారు 8980808080కి మిస్ట్ కాల్ ఇవ్వడం ద్వారా వచ్చే లింక్‌ను పూరించి సభ్యత్వం పొందవచ్చునన్నారు.

# ఈ జీవితం పార్టీకే అంకితం

## పార్టీ మారేది లేదన్న టీడీపీ ఎమ్మెల్యే

శ్రీకాకుళం: ఈ జీవితం తెలుగుదేశం పార్టీకే అంకితమని స్పష్టం చేశారు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్. తాను పార్టీ మారుతానంటూ వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదన్నారు. కొన్ని పత్రికలు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

తన మానసిక ధైర్యాన్ని దెబ్బతీసేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఎవరు ఎలాంటి ప్రయత్నాలు చేసినా తాను బెదిరేది లేదన్నారు.

తెలుగుదేశం పార్టీకోసం నియోజకవర్గ ప్రజలు అహర్నిశలు కష్టపడి గెలిపించారని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు.

రాబోయే రోజుల్లో అందరితో కలుపుకుని సమన్వయంతో పనిచేస్తామన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

మరోవైపు నియోజకవర్గంలో వైసీపీ నేతలు టీడీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు. కార్యకర్తలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే బెందాళం అశోక్.

## ధాన్ ఫౌండేషన్, ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్

# సంయుక్తంగా ఉచిత వైద్య పరీక్షలు

విశాఖపట్నం: గురువారం శాంతినగర్ కలంజియ సమాఖ్య పరిధిలో 37 వార్డు పరిధిలో ఉన్న రాంజీ ఎస్టేట్, పల్నాటి కాలనీ కి చెందిన ప్రజలకు కమ్యూనిటీ హాలులో లో ఉదయం నుంచి ఎల్.వి.ప్రసాద్ నేత్ర చికిత్సాలయం వారి ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 115 మందికి పరీక్షలు చేయగా వారిలో 15 మందిని చికిత్స నిమిత్తం రిఫర్ చేశారు. ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ పేదవారి కాలనీలకు వచ్చి ఇటివంటి ఉచిత స్క్రీనింగ్ లు నిర్వహించడం సేవ ద ృక్పథానికి నిదర్శనం పొదుపు సంఘాల్లో వున్న పేద మహిళలు ఈ సేవలు ఉపయోగించుకుంటున్నారు. వారితో అనుభందం కొనసాగడం వలన అనేక మంది లబ్ది పొందుతున్నారు.

దీనికి స్థానికులు సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది క్యాంపు కో ఆర్డినేటర్ బి.రజిత, ఆఫ్తాల్మజిస్ట్ అప్పలనాయుడు, సమాఖ్య సిబ్బంది హరిణి, అన్నపూర్ణ మరియు సమాఖ్య నాయకులు రాజేశ్వరి, రమణమ్మ,ప్రమీల, లక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో అల్లూరి జయంతి



విశాఖపట్నం: స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు 122వ జయంతి ఉత్సవాలు సిపిఎం విశాఖ జిల్లా కమిటీ స్టీల్ ప్లాంట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాళాక్షేత్రంలో లో సిడబ్ల్యుసి వన్ లో జరిగింది ముందుగా సీతారామరాజు చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.సుబ్బారావు పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం జరిగిన సభలో జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు 1922 - 1924 సంవత్సరం కాలంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గిరిజన గెరిల్లా పోరాటాలు నిర్వహించారు. అటవీ సంపద గిరిజనులకు దక్కాలని గిరిజనులను చైతన్యవంతం చేసి పోరాటాలు జరిపారు. బ్రిటిష్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి ఆయనని తుద ముట్టించారు. నేటికి కూడా గిరిజనులకు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వలేదు. గిరిజన ప్రాంతంలో లో మౌలిక సదుపాయాలైనా మంచినీరు, రోడ్లు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యం అందుబాటులో లేకపోవడంతో అర్థాయుషుతో చనిపోతున్నారు. పాడేరు కేంద్రంగా మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి. ప్రాథమిక సబ్ కేంద్రాలలో డాక్టర్ లు అందుబాటులో తీసుకొని రావాలి. విద్యా సంస్థలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి. డి.ఎస్.సి వెంటనే ప్రకటించాలి. నూతన ప్రభుత్వం ఏజెన్సీ అభివ ృద్ధికి నిధులు కేటాయించే చర్యలు చేపట్టాలి. బాక్సైట్ పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పర్యావరణ అనుమతులు రద్దు చేయాలి. బాక్సైట్ ప్రభావిత ప్రాంతాలలో సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి. అల్లూరి స్ఫూర్తితో జిల్లా సమగ్ర అభివ ృద్ధి కోసం పోరాటాలు నిర్వహించాలి. విశాఖ జిల్లా అల్లూరి జిల్లాగా ప్రకటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే సురేంద్ర, ఎం.అప్పలరాజు, డి.వెంకన్న సుమారు 150 మంది పాల్గొన్నారు.

# ఫ్యాకల్టీ చైర్మన్‌గా ఆచార్య కె.శ్రీనివాస రావు

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ నాగేశ్వర రావు

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏ.యూ. సైన్స్ కళాశాల ఫ్యాకల్టీ చైర్మన్‌గా స్టాటస్టిక్స్ విభాగ సీనియర్ ఆచార్యులు కె.శ్రీనివాస రావు నియమితులయ్యారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో ఆచార్య శ్రీనివాస రావుకు ఉత్తర్వులను అందజేశారు.

ఈయన ఫ్యాకల్టీ చైర్మన్‌గా మూడు సంవత్సరాల కాలం కొనసాగుతారు. అకడమిక్ సెనేట్‌లో ఎక్స్ అఫీషియో సభ్యునిగా కొనసాగుతారు. ఆచార్య శ్రీనివాస రావు ప్రస్తుతం స్టాటస్టిక్స్ విభాగాధిపతిగా సేవలు అందిస్తున్నారు. ఏపిసెట్ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు.

# ధ్యానం అలవరచుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు

### ఆనంద వేధికలో ఎం.ఈ.వో పి.అచ్చుతరావు



చోడవరం: విద్యార్దులు తమ సామర్ధ్యాలను పెంపొందించుకునేందుకు ప్రతి రోజు ధ్యానం చేయడం అలవరచుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని స్థానిక ఎం.ఈ.వో పి.అచ్చుతరావు అన్నారు. పట్టణంలోని మెయిన్ స్కూల్‌లో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎం.ఈవో పాల్గొని ధ్యానంపై విద్యార్దులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కృష్ణకుమారి, టి.వి.రమణ, సి.ఆర్.పి.కె.వి.ఎం.నాయుడు,సీనియర్ ఉపాధ్యాయిని రమనమ్మ, దొర, రమణి, జగదాంబ, చెల్లయ్యమ్మ పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథస్వామి రథోత్సవం

చోడవరం: పట్టణంలోని కేశవస్వామి ఆలయం ఆధ్వర్యంలో జగన్నాథస్వామి వారి రథోత్సవం గురువారం సాయంత్రం కన్నుల పండుగగా సాగింది.ఆలయ ప్రధాన అర్చకుల సుదర్శనం రామకృష్ణాచార్యులు, సుదర్శనం సీతారామాచార్యులు బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథస్వామి వారికి విశేష పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి ఊరేగింపు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భజనలు, కోళాటాలతో ప్రధాన రహదారి మీదుగా బోల్లవీధి రామాలయం ఇంద్రజ్యొమ్నం వరకు ఊరేగింపును అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణవాసులతో పాటు పరిసరగ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కాగా జగన్నాథస్వామి వారు మత్స్యావతార అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం పట్టివేత



విశాఖ సిటీ: గాజువాక లో ఎట్టకేలకు అధికారులు కళ్ళు కప్పి పిడిఎస్ రైస్ అక్రమ వ్యాపారం చేస్తున్న పచ్చి గుల్ల క ృష్ణమూర్తి నీ నేషనల్ న్యూస్ ఎక్స్ ప్రెస్ నిఘా తో విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు సుమారు రెండు టన్నుల పిడిఎస్ బియ్యాన్ని గాజువాక బీసీ రోడ్డు నుంచి సింహగిరి కాలనీ వైపు గా హైవేలో వెంకన్నపాలెం ఒక రైస్ మిల్ వెళ్తున్న ఏపీ 31 టివి 8 3 11 వెహికల్ ను పట్టుకొని వెహికల్ సీజ్ చేశారు పచ్చి గొల్ల క ృష్ణ మూర్తి మరియు డ్రైవర్ ను అదుపులో తీసుకొనీ కేసు నమోదు చేశారు ఈ దాడుల్లో విజిలెన్స్ అధికారులు సీఐ శ్రీనివాస రావు, హెడ్ కానిస్టేబుల్ ముబారక్ ,మరియు సివిల్ సప్లై అధికారులు ఏ ఎస్ ఓ రమణ ,ఆర్ ఐ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి దేశసేవ మానవీయమైనది



నర్సీపట్నం: విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు 122వ జయంతి వేడుకలు గురువారం నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. దళిత కులాల సంక్షేమ సేవా సంఘం నర్సీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి కార్యక్రమం జరిగింది. జిల్లా దళిత కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు పతివాడ రాంబాబు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్‌ను జిల్లాగా మార్పు చేయాలన్నారు. 5 కోట్లతో ఐదు ఎకరాల్లో అంబేద్కర్ సామాజిక భవనంను ఏర్పాటు చేయాలన్నారు. ఈదేశానికి అల్లూరి త్యాగాలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చిట్ల చలపతి, రూరల్ జిల్లా అధ్యక్షులు గాతాడ సహదేముడు, జిల్లా రెల్లి కుల అధ్యక్షులు గంటా పాపారావు, నర్సీపట్నం ఎవిఎస్‌డబ్ల్యూఐ తెరపల్లి సత్యనారాయణ, నక్కపల్లి నూకరాజు, బెల్లలం రాజుబాబు, మెట్ట చంటి పాల్గొన్నారు.

అదే విధంగా బిజెపి నర్సీపట్నం అసెంబ్లీ కన్వీనర్ కాళ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ సెల్ కన్వీనర్ శీరంరెడ్డి చినసత్యం, లీగల్ సెల్ ప్రతినిధి విజయ్‌ప్రసాద్, మళ్ల పృద్వీరాజ్, చందక చిన్ని, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష విద్యాశాఖ ఒప్పంద ఉద్యోగుల హక్కుల సాధన సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రుత్తల రాజాచంద్ర ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు



పూడి వెంకటరావు, లోకేశ్వరరావు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ పట్నాల సతీష్, ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు డిగ్రీ కళాశాలలో కూడా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శివనారాయణరాజు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

### ఘనంగా అలూరి జయంతి ఉత్సవాలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు కోర్టు బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో అల్లూరి. సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ న్యాయవాది కొల్ల.వీర్రాజు అల్లూరి.సీతారామరాజు ఫోటోకి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం అల్లూరి నిర్వహించిన పోరాటాలు గురుంచి సభను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం బార్ ప్రెసిడెంట్ బుగత.శివ మాట్లాడుతూ అల్లూరి పోరాట స్ఫూర్తి,ఆశయాలను ముందుకి తీసుకువెళ్లాలి అని సందేశమిచ్చారు.ఈ సభలో న్యాయవాదులు సుగుణ,వెంకటరావు, శ్రీనివాసకుమార్,అకాశపు. మల్లేశ్వరరావు,దేవి, నర్సింగరావు,జొన్నాడ. రాజేష్, శర్మ,శ్రీనివాసరావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పతనమౌతున్న రాజకీయ విలువ

రాజకీయవాదులు ఒక పార్టీ నుంచి మరొక పార్టీలో మారటం సర్వసాధారణంగా స్వప్రయోజనాల కోసం జరుగుతుంటుంది. ఆయా పార్టీలకు ఉండే మౌలిక సిద్ధాంతాలను బట్టి మారటం ఒకటైతే, సిద్ధాంతాల లో ఎక్కువ తేడాలు లేకున్నా పరిపాలన తీరును చూసి మారటం ఇంకొకటి అయితే, ఇటువంటివి ఏమీ లేకున్నా కృత్రిమ కారణాలను చూపు తూ స్వప్రయోజనాల కోసం మారటం మరొకటి. మరొకస్థాయిలో చూసినప్పుడు, ఎన్నికలకు ముందు, సరిగా ఎన్నికల సమయంలో, ఎన్నికలు ముగిసినాక అంటూ మూడు విధాలైన సమయాలలో ఆ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వీటినన్నింటిని జాగ్రత్తగా పరిశీలించిన మీదట గాని ఏది ఆరోగ్యకరం, ఏది కాదు? దేనివల్ల రాజకీయానికి, ప్రజాస్వామ్యానికి మేలు జరుగవచ్చు, దేనివల్ల కాదు? అనే ప్రశ్నలపై ఒక అభిప్రాయానికి రాలేము. ఇప్పుడు ముందుగా ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీ మార్పిడులను చూద్దాము. అక్కడ గత అయిదేళ్లుగా టీడీపీ అధికారంలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నాయి. ప్రతిపక్షంలో బీజేపీ, కమ్యూనిస్టులు, జనసేన వంటి మరికొన్ని పార్టీలు కూడా ఉన్నాయి. వీటిలో జనసేన 2014 ఎన్నికల తర్వాత రంగంలోకి వచ్చిన కొత్త పార్టీ. మొత్తానికి వీటికి అన్నింటికి తమ తమ సిద్ధాంతాలు, మ్యానిఫెస్టోలు ఉన్నాయి. ఏ పార్టీలో ఏ సామాజికవర్గానిది ఆధిపత్యమో అందరికీ తెలుసు. ఏ పార్టీ నాయకుని సామ ర్థ్యం, మంచిచెడులు ఏమిటో ఎవరికీ కొత్తగా చెప్పవలసింది లేదు. గతం లో పరిపాలించింది టీడీపీ అయినందున వారి పరిపాలన గురించి కూడా తెలిసిందే. రాజకీయవాదులు ఒక పార్టీ నుంచి మరొకపార్టీకి మారటం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు రెండింటిలోనూ ఇటీవల మామూలుకన్న ఎక్కువగా జరుగుతున్నది. అట్లా మారుతున్న వారు అందుకు చెప్తున్న కారణాలు రెండుచోట్ల వేర్వేరుగా ఉంటున్నాయి. అందులో ఏవి సమంజసమైనవో, ఏవి కృత్రిమమైనవో గ్రహించటం నిష్పాక్షికులైన పరిశీలకులకు కష్టమైన విషయం కాదు. ఈ భిన్నమైన కారణాలు ఆ రెండు రాష్ట్రాలలోని మౌలిక రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతున్నాయనాలి. 0ఎవరు ఎదుటి వారిని ఏమని విమర్శిస్తున్నారన్నది సాధారణ రాజకీయం అయినందున దానిని ఈ జాబితాలోకి తీసుకురావలసిన అవసరం లేదు. ఇటువంటి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు, పార్టీ మార్పిడులు జరుగుతున్నాయి. అవి ఎట్లానో గమనించండి. మారుతున్న వారిలో కొందరు కనీసం ఒక సాకుగానైనా ఏదో ఒక కారణం చెప్తుండగా, కొంద రు అసలు ఏమీ చెప్పటం లేదు. ఏదో ఒక కారణం చెప్పే దానిలో అది సాకు మాత్రమేనని స్పష్టంగా అర్థమవుతుంటుంది. అందుకు ఒక మోస్త రు విలువ అయినా కన్పించదు. వినేవారికి నవ్వు వస్తుంది లేదా వెగటు పుడుతుంది. అంతేతప్ప ఆ కారణం నిజం అయి ఉంటుందా అని ఒక క్షణం అయినా ఆలోచించాలనిపించదు. ఉదాహరణ ఒకరు ముఖ్యమం త్రి చంద్రబాబుకు ప్రత్యేక హోదా విషయంలో నిజాయితీ లేదంటారు. ఉత్తరాంధ్ర పట్లనో, రాయలసీమ పట్లనో ఏదో ఒక నియోజకవర్గం పట్ల, ప్రాజెక్టు పట్ల, సామాజికవర్గం పట్ల శ్రద్ధ లేదంటారు. చంద్రబాబుకు ఇవి ఉన్నాయని, అయినప్పటికీ వారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన టం లేదు. ఇవన్నీ నిజమే అయి ఉండవచ్చు. కానీ పార్టీ ఇప్పు డు మారుతున్న వారికి ఇదంతా గత అయిదేళ్ల కాలంలో గుర్తురాలేదు. పార్టీలు మారే వారిలో కొందరు ఇటువంటి సాకులు వెతకటం ఎప్పుడై నా, ఎక్కడైనా ఉన్నదే. కానీ దానిస్థాయి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కన్పించినంతగా లోగడ కనీసం ఉమ్మడి రాష్ట్రంలో లేదు. దీనిఅర్థం చంద్రబాబు ఒక బాధితులు అవుతున్నారని కాదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ సమాజం వివిధ కారణాల వల్ల ఇంతగా పతనమైందనే మౌలి క మార్పును గుర్తించాలి. ఈ స్థితికి చంద్రబాబు ఎంత బాధితులో అంత దోషి కూడా. ఈ పతనానికి వీరంతా కారకులు. వీరంతా బాధితులు. తెలంగాణ విషయానికి వస్తే, ఇక్కడ ఇతర పార్టీల నుంచి అధికారపక్షంలోకి మారుతున్న వారు అభివృద్ధి, సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలన, నాయకత్వ బలం అనే కారణాలను చూపెడుతున్నారు. ఇందులో ఒక విచిత్రం ఉంది. పార్టీలోకి మారే వారిలో ఎందరికి ఇవే నిజమైన కారణాలు అవుతున్నాయో తెలియదు గాని, అవి తోసిపుచ్చలేనివి మాత్రం కాదని గమనించాలి. గత అసెంబ్లీ తీర్పు ఇందుకు ధృవీకరణం. అది చాలదన్నట్లు కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు అన్నీ గణనీయంగా బలహీనపడుతున్నాయి. తిరిగి కోలుకోగల సూచనలు కనుచూపు మేరలో లేవు.

# ఘనంగా అల్లూరి జయంతి



యానాం : మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక పెర్రీ రోడ్డులో గల ఆయన కాంచ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా అధికారులు నాయకులు .ఈ సందర్భంగా సీతారామరాజు మన్యం ప్రజల కొరకు ఎర్ర దొరలను ఎదిరించి మన్యం ప్రాంత పోలీస్ స్టేషన్ల పై దాడి చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్న తీరును ,మన్యం ప్రజల కొరకు స్వాతంత్ర కొరకు చేసిన పోరాట విధానాలను పలువురు కొనియాడారు. అదేవిధంగా విద్యార్థినీలు సీతారామరాజు జీవిత చరిత్రను చదివి వినిపించారు .ఈ కార్యక్రమంలో పిఆర్ఓ కాళ సత్యనారాయణ , నాయకులు నారద ,నాగేశ్వరరావు ,సుబ్బారావు, ఇస్మాయిల్, శంకర రావు ,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## జులై 6,7,8 తేదిలలో విశాఖలో
## ఏఐటీయుసీ జాతీయ సమ్మేళనంను జయప్రదం చేయండి - ఏఐటీయుసీ



యలమంచిలి : ఏఐటీ యుసి సత జయంతీ ఉత్స వాల్లో బాగంగా ఈ నెల 6, 7, 8 తేదిలల్లో విశాఖలో ఏర్పాటు చేయ్యటం జరిగింధని ఏఐటీయుసి జిల్లా కార్యధర్శి గనిశెట్టి ఏసుదాస్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్మికులుతో 6న జరిగే భహిరంగ సభ పొస్టర్‌ను విడుధల చేసారు.

ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ దేశంలో ప్రప్రధమ జాతీయ కార్మిక సంఘం ఏఐటీయుసి పుట్టి 100 సం॥లు అయ్యాయని ఈ కాలంలో ఏన్ని కార్మిక ఉద్యోగ హకలు సాధిచి కొవటం జరిగిందని వాటిని నిలబెట్టు కోవటం భవిషత్‌లో కార్మికలు, ఉద్యోగుల ఏర్ధోన బోతున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని 6న డైమాండ్ పార్కునుండి పాత జైలు రోడ్డు వరకు భారీ ర్యాలి భహిరంగ సభను జయప్రధం చేయుటకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు, ఈ కార్యక్రమంలో...

యూనియన్ నాయకులు సిహెచ్. వేంకట రమణ, వై. నూకరాజు, డి. అదిమూర్తి, నర్సింహా మూర్తి, జి. రమణ, తదితరులు పాల్గొన్నారు.

## కాప్స్‌రాక్స్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా జన్మదిన వేడుకలు




సింహాచలం : కాప్స్ రాక్స్ యంగ్ ఇండియన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 72 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పైడిమాంబ ఆలయం దరిలో గల రంగా విగ్రహాన్ని నీటితో శుభ్రంచేసి రంగాగారి విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన్ను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సభ్యులు కాపు నాయకులు మాట్లాడుతూ అయన అతి చిన్న వయసులో చనిపోయిన ప్రజల గుండెల్లో ఇప్పటకి నిలిచిపోయారని అంటూ కొనియాడారు ఈ కార్యక్రమంలో కాప్ రాక్స్ సభ్యులుతోపాటుగా సింహాచలం కాపు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఈ నెల 6న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 10వ వార్షికోత్సవం



యలమంచిలి : హరిపాలెం అందలాపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 10వ వార్షికోత్సవం ఈ నెల 6వ తేది శనివారం ఘనంగా నిర్వహిస్తున్నట్టు సమరసతా సేవా పౌండేషన్ మండల కన్వీనర్ మరియు శ్రీ వెంకటేశ్వర ఆధ్యాద్మిక సేవా సంఘం అధ్యక్షులు శ్రీ బి.వి. రమణ తెలిపారు. అదే రోజు స్వామి వారికి ధూప, దీప, నైవేద్య ములతో ప్రత్యేక పూజా కార్యక్రమము జరుపబడుతుందని మధ్యాహ్నం బారీ అన్న సమారాధన జరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం 5 గం॥లకు గ్రామ పుర వీధులలో శ్రీ భగీరధమ్మ భజన మండలి వారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నగర సంకీర్తన జరుగు తందన్నారు. అనంతరం సమ రసత కరపత్రాలను ఆవిస్కరించారు.

ఈ కార్యక్రమంలో సమరసత సేవా పౌండేషన్ మండలి ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, బి. వెంకునాయుడు, కె. వెంకటరమణ, ఆళ్ళ రమణబాబు, బి. కృష్ణ, కె. సూరప్పారావు, పి. రమణ ప్పారావు, పి. స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమకాలీనం

### ఓటు రాజ్యాము

దేవుని సంపద మనుష్యుల్లారా...
దప్పికి కరువు దేశం గాదా?
నడిపిన వారికి దయ వుండాలి?
ఎల్తిగ లేక నడపాలండి.
ఎప్పుడు పోవును పేదరికాలు?
తిప్పలు తోను జనులకు బతుకు
కడిగిన కొలది పేదలు హెచ్చు
తప్పవ యీ బతుకులు ప్రజలకు.
ఓటు రాజ్యాము - ధరలకు పెరుగు
ఏమికొందుమా - గుండెకు బెగులు
ఎట్లా... అంటే...?
కాదను కుంటే...?
అట్లా... అయితే..?
పని, పాట్లంతే?
ఐక్య వేదికలు పెడుతున్నా...
చర్చలతోనూ...
కాలయాపనా...
కాలం నడకలు కాలందే...
మాటలు, వరుసలు మాటలవే...
మారేదెప్పుడు మన చోట...
మారేదెప్పుడు పాలన బాట.
జనాలుతో... జగడమాడితే...?
గొప్పకాదురా?
ధరలను బాగ అదుపు చేయరా...
జనాలు మీకు పూజింతురు రా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## తిరుమల త్రాగునీటి సమస్యకు
# శాశ్వత పరిష్కారం



తిరుపతి: తిరుమలలో త్రాగునీటి సమస్య శాశ్వతంగా శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ శాఖను ఆదేశించారు గురువారం పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన తిరుమల త్రాగు నీటి అవసరాలు లభ్యత ప్రత్యామ్నాయ మార్గాలు తదితర అంశాలపై చర్చించారు ఈ సమావేశానికి తిరుమల జెఇఓ ఇంజనీరింగ్ సి ఈ మురళి నాథ్ రెడ్డి ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని సమగ్ర వివరాలను చైర్మన్ కు అందించారు ముఖ్యంగా తిరుమలకు ఏటా నీరు అవసరం ఉంటుందని ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులలో వాతావరణంలో మార్పులు కారణంగా అక్టోబర్ నాటికి నీటి నిల్వలు పడిపోతాయని తెలిపారు తిరుమలలో పాపవినాశనం గోగర్భం డ్యామ్ పసుపుధారా కుమారధార కళ్యాణి డ్యామ్ తెలుగు గంగ నుంచి నీటిని పొందుతున్నామని వీటిలో ప్రస్తుతం నీటి లభ్యత లేకపోవడంతో సమస్య తలెత్తుతుందని వారు వివరించారు అనంతరం బాలాజీ రిజర్వాయర్ ద్వారా నీటి పంపిణీ చేయడానికి సాధ్యాసాధ్యాలను గురించి చర్చించారు బాలాజీ రిజర్వాయర్ను త్వరగా పూర్తి చేయడం ద్వారా సమస్య కొంత మేధా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు చైర్మన్ కు వివరించారు దాని నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అంతేకాకుండా పదిహేను రోజుల లోపు ప్రత్యామ్నాయ మార్గాలకు సంబంధించి సంపూర్ణ స్థాయి నివేదికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**స్విమ్స్‌లో సౌకర్యాలు మెరుగు పరచండి**

టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్నిరకాల సౌకర్యాలను సమకూర్చాల్సిన బాధ్యత మనపై ఉందని అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి స్విమ్స్ డైరెక్టర్ రవికుమార్‌ను ఆదేశించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్విమ్స్ ఆసుపత్రిలో అన్ని విభాగాలను బలోపేతం చేయాలని ఆదేశించారు ముఖ్యంగా కిడ్నీ బాధితులు సకాలంలో వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. అలాగే క్యాన్సర్ రోగుల రిజిస్టర్ ను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆసుపత్రి ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## విమ్స్ ను సందర్శించిన వైద్య సంస్కరణలు నిపుణుల కమిటీ



విశాఖపట్నం : కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి, కమిటీ చైర్ పర్సన్ సుజాతరావు నేతృత్వంలో పాల్గొన్న సభ్యులు డాక్టర్ భూమిరెడ్డి చంద్ర శేఖర్, డాక్టర్ సింహాద్రి చంద్ర శేఖర్ రావు, డాక్టర్ బి. సాంబశివరెడ్డి, డాక్టర్ కాశిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి, డాక్టర్ దుత్త రామచంద్ర రావు, చెంగవల్లి వెంకట్, విశాఖ విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే. సత్యవర్రపసాద్, వైద్యులతో సమావేశమైన వైద్య సంస్కరణలు నిపుణుల కమిటీ బృందం సమావేశం లో పాల్గొన్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్, ఎఎంసి ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, డిఎం హెచ్ఓ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ ఏర్పాటుపై స్థానికులు ఆందోళన

### - ఉన్నతాధికారులకు ఫిర్యాదులు - స్పందిస్తారో లేదో వేచి చూడాలి....?



ములగాడ: జీవీఎంసీ 47 వాటి పరిధిలో శాంతిగిరి కాలనీలో ఎయిర్ టెల్ సంస్థకు చెందిన సెల్ టవర్ ను ఏర్పాటు చేసేందుకు ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఇంటి యజమాని అంగీకారంతో ఇంటి పై ఈ సెల్ టవర్ ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం జరిగింది దీనిలో భాగంగానే ఈ సెల్ టవర్ ను అమర్చేందుకు సంస్థ సిబ్బంది తో పనులు చేస్తుండగా స్థానికులు ఈ సెల్ టవర్ పెట్టరాదు అంటూ దీనివలన దుష్ప్రభావాలు ఎక్కువ ఉంటాయంటూ ఈ టవర్ నిర్మిస్తున్న ఇల్లు చాలా పురాతనమైనది స్థానిక ప్రజలు వ్యతిరేకత తెలుపగా స్థానికులకు ఇంటి యజమాని దౌర్జన్యం చేస్తూ దుర్భాషలాడుతూ అన్ని అనుమతులు ఉన్నాయంటూ స్థానికుల పై విరుచుకుపడగా వీరందరూ కలిసి ములగాడ తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదులు చేయగా స్పందించిన తహసిల్దార్ వీటిపై దర్యాప్తు చేపడతామని స్థానికులకు చెప్పడంతో ఈ గొడవ కొంతసేపు సద్దుమనిగింది అయినా కూడా స్థానికులు ఈ విషయాన్ని గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వచ్చి సంబంధిత అధికారులతో దర్యాప్తు చేసి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు గురువారం మరల ఇదే విషయం పై వివాదం తలెత్తిగా స్థానికులు మరల నిర్మాణం చేపడుతున్న సమయంలో వీరందరూ కలిసి ఆందోళన చేయగా ఇంటి యజమాని కుమారుడు స్థానిక ప్రజల పైన మరియు పోలీసులపై విరుచుకుపడగా మల్కాపురం పోలీసులు విషయాన్ని గ్రహించి అక్కడ పెద్ద గొడవే అవకాశం ఉందని అనుమానం తో ఇంటి యజమాని కుమారుని మల్కాపురం పోలీస్ స్టేషన్ తరలించి మరల ఈ విషయాన్ని గాజువాక పోలీసులకు తెలియజేశారు

## అల్లూరి ఆశయాలు స్ఫూర్తిదాయకం : జిల్లా కలెక్టర్

విజయనగరం : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలనుసూర్ఫిర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. గురువారం కలక్టరేట్ ఆడిటోరియంలో అల్లూరి జయంతి సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సముపార్జనలో అత్యంత కీకపాత్ర వహించి పోరాటపటిమ, కార్యదీక్ష చూపించారని, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయులని కొనియాడారు. 1897 జూలై 4న వెంకటరామరాజు, సూర్యనారాయణమ్మ దంపతులకు విశాఖ జిల్లా పాండ్రంకి (పద్మనాభం)లో జన్మించారని తెలిపారు. సీతారామారాజు రవిఅసత్తమించని బ్రిటీష్ సామ్రాజ్యనేతలను తన 27వ ఏటనే ఎదురొడ్డి పోరాడిన ధీశాలి అన్నారు. చింతపల్లి, కృష్ణదేవునిపేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరంగిరిజనుల హక్కుల కోసం దేశవిఅముక్తి కోసం ఎనలేని పోరాటం చేశారన్నారు. అల్లూరి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నాదని తెలిపారు. అల్లూరి ఆశయాలను సూర్ఫిర్తిగా తీసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో, వసతిగృహాల్లో అల్లూరి చిత్రపటాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. విద్యార్ధులకు వారి జీవిత పాఠాన్ని తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, డిఆర్ఓ జె.వెంకటరావు, వివిధ విభాగాల శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# జాగృతి రామకృష్ణ ఆకస్మిక మరణం





## ప్రకాశం జిల్లాలో రామకృష్ణతో పాటు ఆయన సోదరి, కుమారుడు మృతి


జాగృతి రామకృష్ణ

సబ్బవరం : విశాఖజిల్లాలోని సబ్బవరం మండలానికి చెందిన సబ్బవరం నివాసి అయిన జాగృతి రామకృష్ణ అందరికీ సుపరిచితుడు. జాగృతి సహాయ సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రైతులకు వ్యాపారస్తులకు ఋణములు ఇచ్చి వసూలు చేయడంలో కూడ దిట్ట అయిన రామకృష్ణ ఇకలేరు. తన కంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారాయన. కందర్ప ప్రభాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన దుర్మరణం చెందారని బుధవారం తెలిపారు. రామకృష్ణ కుటుంబం ఆయన సోదరుడు కుటుంబం తమ సొంత వాహనంపై తిరుమల తిరుపతి శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ప్రకాశం జిల్లా సింగరాయకొండ వద్ద కనుమల్లు జాతీయ రహదారి వద్ద డివైడర్‌ను ఢీకొట్టడంతో బలంగా ఢీ కొట్టడంతో కారు పల్టీలు కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని, వెనుక నుండి వస్తున్న మా కారు ఆపి వారిని సమీపంలో ఉన్న ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. వారిని శవ పంచాయితీ జరిపి కుటుంబ సభ్యులకు వారి మృతదేహాలను అప్పగించారు.ఆయన భార్య సుజాత కోమాలో ఉన్నట్లు తెలిపారు.

## రోడ్డుపై బస్సులు - కాంప్లెక్సులో ఆటోలు

- ఇక్కడ పట్టించుకొనే నాధుడు కరువు

దేవరాపల్లి : దేవరాపల్లి బస్ స్టేషన్ ఆటోల పార్కింగుతో నిండి పోతుంది. బస్ స్టేషన్ ఆవరణలో ఆటోలు నిలుపుదల చేయడంతో ఆర్టీసీ బస్ లు రోడ్ల పై నిలుపుదల చేస్తున్నారు .దీనితో ఈ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ బస్ స్టేషన్లో ఆటోలు ఇష్టానుసారంగా నిలుపుదల చేసి వెళ్లిపోతుంటారు .దీనివలన ప్రయాణికులకు, ఆర్టిసి సిబ్బందికీ అసౌకర్యంగా మారుతుంది. దీనిపై ఎవరూ పట్టించుకోక పోవడంతో ఆటోవాలాలు ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక పక్క ఆక్రమణలు, మరో పక్క ఆటోల పార్కింగ్ తో ప్రయాణీకులు తీవ్ర అసహనానికి గురౌతున్నారు. బస్ స్టేషన్ పరిసరాలు కూడా దుర్వాసన వెద జల్లడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి అధికారులు స్పందించి పలు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### ట్రాఫిక్ నిబంధనలు

## ప్రతీ ఒక్కరూ పాటించాలి

నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ


మాట్లాడుతున్న నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ

నాతవరం: ట్రాఫిక్ నిబంధనలు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ కోరారు. గురు వారం సాయంత్రం నాతవరం గ్రామస్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అతి వేగంగా వాహనాలు నడపటం ప్రమాదకరమన్నారు. దొంగతనాలపై కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానంగా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్య క్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు సిద్ధం

యానం : యానంలో ఒకటవ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా ఇచ్చే నోట్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నట్లు విద్యాశాఖ అధికారి కే సాయినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు .విద్యార్థులకు ఈ నోటు పుస్తకాలను తరగతి ని బట్టి 16 నుండి 18 వరకు ఒక్కొక్క విద్యార్థికి ఇవ్వనున్నట్లు తెలిపారు .ఈ నెల 6 నుండి విద్యార్థులకు ఇవ్వడానికి సుమారు 4 టన్నుల నోటు పుస్తకాలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## గొలుగొండ మండల ప్రత్యేకాధికారిగా గోపికుమార్



గొలుగొండ : మండల ప్రత్యేకాధికారిగా జిల్లా బిందు సేద్యం ప్రాజెక్టు డైరెక్టర్ కాకినాడ గోపికుమార్ గురు వారం బాధ్యలు స్వీకరించారు. ఎంపిపి పాలన ముగియడంతో గోపికుమార్‌కు జిల్లా అధికారులు మండల ప్రత్యేకాధికారిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇదే మండలంలో నోడల్ అధికారిగా పని చేశానని, ప్రజలు సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, ఈవోపిఆర్‌డి త్రిమూర్తులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.


### CHANGE OF NAME

I, KADIYALA MADHAVILATHA W/O KADIYALA SATYANARAYANA Resident of 33-4-13, NERELLA KONERU STREET, ALLIPURAM, VISAKHAPATNAM, AP do hereby declared that changed my old name KADIYALA MADHAVILATHA to new name PODIPIREDDY MADHAVILATHA W/O KADIYALA SATYANARAYANA request all to consider my name PODIPIREDDY MADHAVILATHA W/O KADIYALA SATYANARAYANA

### MARKSLIST MISSING

I, Dadala Mary Izabel Subhadra Deepika, D/o.Late D. Devadas agastan
Register No: 286775066
Certificate : MBBS 2nd year marks sheet
College : Sri Venkateswara Medical College, Ariyur, Puducherry.
University : Pondicherry University

House Addresss
Dadala Mary Izabel Subhadra Deepika
Door No:05-01-078
Subhadra Nagar, Kurasampet, Yanam-533464


## వివేకానందుడు బోధనలు, రచనలు అందరకి స్ఫూర్తిదాయకం

జిల్లా ఎస్పీ బి.రాజకుమారి





విజయనగరం: శ్రీ వారధి అసోసియేషను ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని వర్ధంతి కార్యక్రమం జిల్లా పోలీసు కార్యా లయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బి. రాజకుమారి, ముఖ్య అతిధిగా హాజరై, స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి మాట్లాడుతూ - భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత స్వామి వివేకానందుడిదేనన్నారు. వివేకానందుని స్వల్ప జీవిత కాలంలో మానవాళి సంక్షేమానికి, అభ్యున్నతికి, అధ్యాత్మిక ఉన్నతికి వివేకానందుడు ఎంతగానో కృషి చేసారన్నారు. నిజమైన విద్య అందరికి అందించగలిగితే ప్రపంచంలోని అన్ని సమస్యలను పరిష్కరించవచ్చునని బలంగా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానందుడని ఆమె కొనియాడారు. స్వామీ వివేకానందుడి బోధనలు, రచనలకు ఎక్కువగా ఆకర్షితులై, వాటిని స్ఫూర్తిగా పొంది, సివిల్స్ పరీక్షలకు హాజరై, విజయాన్ని సాధించ గలిగానన్నారు. తనకు అవకాశం ఉన్నపుడు ఎక్కువ సమయాన్ని రామకృష్ణ మిషన్‌కు వెళ్ళి గడిపేవారినన్నారు. యువత వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి కోరారు. అనంతరం, శ్రీ వారధి సంస్థ తరుపున శార్వాణీ పోలీసు ఆంగ్ల పాఠశాల విద్యార్థులుకు వివేకానందుని పుస్తకాలను జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి అందజేసారు. శ్రీ వారధి సంఘం సభ్యులు కుసుమంచి సుబ్బారావు అధ్యక్షులు బి.రాజారావులు ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఒఎస్‌డి జె. రామ్మోహనరావు, ఎస్బీ డిఎస్పీ సి.ఎం. నాయుడు, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, ఎస్బీ సిఐ వైవి శేషు, ఆర్‌ఐలు శ్రీహరిరావు, రమేష్, శంకర రావు, శ్రీ వారధి సభ్యులు కృష్ణంరాజు, రామకృష్ణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిపిఆర్‌ఓ ఏడి నాగార్జున బదిలీ

విజయనగరం: జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరక్టర్‌గా పనిచేస్తున్న డి.నాగార్జునకు పశ్చిమగోదావరి బదిలి అయింది. ఆయన స్థానంలో విజయనగరం విపిఆర్‌ఓ పనిచేస్తున్న డిపిఆర్‌ఓ డి.రమేష్‌కు ఏడిగా అదనపు బాధ్యతలు ఇచ్చారు.

### సమ్ క్లియరెన్స్ కార్యాలయాన్ని

## యానాంలో ఏర్పాటు చేయాలి

-శ్రీనివాస్ డిమాండ్

యానాం : యానంలో సమ్ క్లియరెన్స్ బోర్డు సబ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన అధ్యక్షుడు మెల్లం శ్రీనివాసరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. యానంలో సమ్ క్లియరెన్స్ బోర్డు ద్వారా ఇల్లు మరుగు దొడ్లు నిర్మించుకునే అర్హులైన లబ్ధిదారులకు సమ్ క్లియరెన్స్ అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



సింహాచలం : సింహాచల దేవస్థానం సంస్కృత పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మయ్య ఆధ్వర్యం లో పాఠశాలలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి సీతారామరాజు స్వతంత్ర సమరయోధులు చూపిన ధైర్యసాహసాలను తెగువను కొనియాడారు ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అల్లూరి సీతారామరాజు వేషధారణలో అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గాలి జనార్ధన్ రెడ్డిని కలిసిన

## నంబాళ్ల రాజేష్‌కుమార్, బమ్మిడి సంతోష్‌కుమార్



విశాఖపట్నం : విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం, 39వవార్డ్, మాధవధార గ్రామంనకు చెంది నటువంటి వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అయినటువంటి నంబాళ్ల రాజేష్ కుమార్, బమ్మిడి సంతోష్ కుమార్ కలిసి బెంగుళూరు లో గాలి జనార్ధన్ రెడ్డి ని అతని నివాసంలో మర్యాద పూర్వకంగా కల వడం జరిగింది. ఈ సందర్భంగా గాలి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహనరెడ్డి చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు, అతను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినటువంటి నెలరోజులలోనే ప్రజలకు అద్భుతమైన సుపరిపాలన అందించడం అనేది చాలా ఆనందదాయకంగా ఉందని అతను ప్రశంసించారు. ఈ సందర్భంగా మాధవ ధారకు చెందిన రాష్ట్ర యువజన విభాగం నాయకులు నంబాళ రాజేష్ కుమార్, బమ్మిడి సంతోష్ కుమార్ కలిసి గాలి జనార్ధన్‌రెడ్డికి శాలువాను కప్పి, గులాబీపూలతో చేయించినటువంటి గజమాల తో అతనిని సత్కరించి, ఉత్తరాంధ్ర ఇల వేల్పు అయినటువంటి శ్రీ సింహాద్రి అప్పన్న ఫోటో ఫ్రేమ్ ను అతనికి అందజేసీ స్వామి వారి యొక్క విశిష్ట తను గురించి చెప్పడం జరిగినది. ఈ సందర్భంగా గాలి జనార్ధన్‌రెడ్డిని సింహాచలేశుని దర్శించుకోమని కోరగా అతను కూడా స్వామివారి యొక్క విశిష్టతలు, మహిమలు కోసం విన్నాను అన్ని, తప్పకుండా విశాఖ పట్నం వచ్చినపుడు స్వామివారిని దర్శించుకుంటాను అని అతను ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.

### భీమిలిలో టీడీపీ ఆధ్వర్యంలో

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



భీమునిపట్నం : విప్లవజ్యోతిమన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు జయంతి ఉత్సవాలు భీమిలి డివిజన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి బీచ్ పార్క్ లో ఉన్న అల్లూరి సీతారామరాజు పార్క్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జులై 4,1897వ సంవత్సరంలో అల్లూరి వెంకట రామరాజు, సూర్యనారాయనమ్మ దంపతులకు జన్మిం చారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు బాల్యం అంతా విశాఖపట్నం జిల్లాలో ఉన్న ఏ.వి.ఎన్. కాలేజీ లో విద్యాభ్యాసం జరిగిందని చెప్పారు. భారతదేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించారని, అల్లూరి ఏ.వి.ఎన్. కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకుని బ్రిటిష్ వారిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారనీ చెప్పారు. ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ ఇలాంటి మహానుభావుడు మన విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో జన్మించడం మన అదృష్టమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు టి.డి.పి నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వ రావు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కొక్కిరి అప్పన్న, కనకల అప్పల నాయుడు. కంచెర్ల కామేష్, దాసరి వెంక టేష్, వియ్యపు పోతు రాజు, వాడమొదలు సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

## దీవిస్ ల్యాబరేటరీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో వున్న దీవిస్ ల్యాబరేటరీ వారు గురువారం స్వచ్ఛ బారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న దీవిస్ ల్యాబరేటరీ డైరెక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ గ్రామం లోని ప్రతి వ్యక్తి స్వచ్ఛతను తన బాధ్యతగా బావించి నప్పుడే స్వచ్ఛ గ్రామాలు తయారు అవుతాయని అన్నారు. తమ గ్రామంలో ఉన్న అపరిశుభ్రత వాతావరణాన్ని మార్చాలని ప్రతి వీధిని పరి సుభ్ర మైన వీదిగా మార్చాలని నినాదంతో గుడివాడ గ్రామ ప్రజలు స్వచ్ఛ బారత్ నిర్వహించారు.

ప్రతి ఇంటి నుంచి వచ్చిన చెత్తను ఒక క్రమ పద్ధతిలో ప్రణాళిక తో సేకరించి ఘన పదార్థ యార్డ్ కు పంపాలని దీవిస్ డైరెక్టర్ లు తెలిపారు.అ పారిశు ద్ధ్యం వాతావరణం వల్ల ప్రతీ సంవత్సరం మనదేశంలో అనేక కోట్లమంది అనారోగ్యం పాలు అవుతున్నారని. అందుకే ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ వద్దే కాకుండా సమీప ప్రాతం లో కూడా శుభ్రంగాగా వుంచుకోవాలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్య క్రమంలో గుడివాడ మాజీ సర్పంచ్ దాసరి చంద్ర శేఖర్ రెడ్డి,దీవిస్ డిజిఎం వై.ఎస్.కోటేశ్వరరావు, సిఎస్ ఆర్ విభాగం అదికారి డి.సురేష్ కుమార్ ,ప్రతినిదులు శేఖర్ బాబు,పైడి నాయుడు, ఇ.,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

యలమంచిలి : యలమంచిలి మండలంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో ఏఈ వెంకటరావు తెలిపారు. విద్యుత్తు లైనులో మరమ్మత్తులు మరియు మాన్‌సూన్ ఇన్‌స్పెక్షన్ పనులు కారణంగా 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రంలో ఎల్.పి.డి.ఎస్ అభివృద్ధి పనులు నిమిత్తం ఉదయం 08:00 గంటల నుండి 02:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కారణంగా రామనగర్, యర్రవరం, మిలిటరీ కొలనీ, గాంధీనగర్, ఎల్.ఐ.సి ఆఫీస్, కొత్తపేట, రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోతుంది అన్నారు. దేనికి ప్రజలు సహకరించాలని కోరారు.

### శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు

## యాంటీ ర్యాగింగ్ చట్టం మీద అవగాహన సదస్సు



యలమంచిలి : గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశ మందిరములో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాల్యాద్రి అద్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి కార్య కలాపాలకు దూరంగా ఉండాలని, మంచి క్రమ శిక్షణ కల్గి యుండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ర్యాగింగ్ అంటే మాటలు ద్వారా, చేతలు ద్వారా ఎవరినైనా మానసికంగా గాని, శారీరకంగా గాని బాధించుట అవమానించుట, దూషించుట భయపెట్టుట ఆత్మహత్యలుకు ప్రేరేపించటము అని ప్రిన్సిపాల్ విద్యార్థులతో అన్నారు. ఒక వేళ ర్యాగింగ్‌కి పాల్పడితే 6 నెలలు నుండి 10 సంవత్సరములు వరకు జైలు శిక్ష మరియు 1000 నుండి 5000 వరకు జరిమానా కళాశాల బహిష్కరణ ఉంటాయని విద్యార్థులకు ప్రిన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ యమ్. వి.డి.వి. ప్రసాద్, కమిటీ సభ్యులు వి. రాజశేఖర్, డాక్టర్ కె. పద్మ, పి. కిరణ్‌కుమార్, డాక్టర్ బి. చంద్రమౌళి, డాక్టర్ బి. లక్ష్మి, డాక్టర్ వి.కె.టి. మహలక్ష్మి తదితరులు ప్రసింగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత దేశం ద్వారానే
# ప్రపంచ శాంతి సాధ్యం
### గీతంలో ఆర్ఎస్ఎస్ నేత రవికుమార్ అయ్యర్



సాగర్‌నగర్ః ప్రపంచంలో శాంతి, సుస్థిరత సాధించాలంటే అది ఒక్క భారతదేశం ద్వారా మాత్రమే సాధ్యమయ్యే పని అని, మిగిలిన అగ్ర రాజ్యాలు సమస్యల వలయంలోకి జారుకుంటున్న నేపద్యంలో అన్ని దేశాల చూపు భారత్‌వైపు ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారత అవుట్‌రీచ్ సభ్యుడు రవికుమార్ అయ్యర్ పేర్కొన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిధిగా పాల్గొని ప్రసంగించారు. భారత దేశం రక్షణ రంగం, ఆర్థిక రంగం, అంతరిక్ష రంగంతో పాటు అణుశక్తి రంగంలోను పురోభివృద్ధి సాధించిందన్నారు. ప్రజాస్వామ్యం, అభివృద్ధి సమపాళ్ళలో ముందుకు సాగుతోంది ఒక్క భారత దేశంలోనే అని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన భారతీయ మేధావుల మీద వివిధ దేశాల ప్రగతి ఆధారపడి ఉందని తెలిపారు. రానున్న రోజులలో భారత దేశం తన మేధస్సుతో ప్రపంచాన్ని ఏలుతుందని, చైనా వంటి దేశాలు ఎన్నికుట్రలు చేసిన భారత్ ముందు నిలువలేవన్నారు. భారత దేశానికి రెండువేల నాటి సంస్కృతి చరిత్ర ఉందని, భారతీయ మేధావులు గణితశాస్త్రాన్ని కనిపెట్టిన మూలపురుషులని ఆయన పేర్కొన్నారు.

స్వామివివేకానంద, మహత్మా గాంధీ భారత దేశాన్ని సమున్నత స్థాయికి తీసుకువెళ్ళారని తెలిపారు. భారత దేశాన్ని అగ్రరాజ్యంగా చూడాలనేది ప్రపంచంలోని పలుదేశాల ఆకాంక్ష అని, తద్వారా విశ్వశాంతి సాధ్యపడుతుందన్ని నమ్మకం అన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ గౌతమ్‌రావు పాల్గొని రవికుమార్ అయ్యర్‌కు జ్ఞాపికను అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఇన్‌చార్జి డైరక్టర్ డాక్టర్ బి.నళిని తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి పరిశోధన కేంద్రం ప్రారంభం
## వీసీ నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏ.యూ.లో నెలకొల్పిన సెంటర్ ఫర్ అల్లూరి సీతారామరాజు హిస్టరీ అండ్ ట్రైబల్ స్టడీస్ కేంద్రాన్ని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు గురువారం ఉదయం ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని కేంద్రంలో ఏర్పాటు చేసిన అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుని పేరుతో ఇప్పటి వరకు ఏ విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదని, ఈ ఘనత సాధించిన వర్సిటీగా ఏయూ ఖ్యాతిగాంచిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖలో సమన్వయం చేస్తూ కేంద్రానికి అవసరమైన నిధులను సాధించాలన్నారు. తన జీవితాన్ని దేశంకోసం త్యాగం చేసిన మహనీయుని జీవితాన్ని ప్రపంచానికి తెలియజేయాలన్నారు.

రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా అల్లూరి సీతారామ రాజు నిలుస్తారన్నారు. స్వాతంత్ర్య సముపార్జనకు అల్లూరి చేసిన కృషిని వివరించారు.

రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ మాట్లాడుతూ ప్రతీ పౌరుడు అల్లూరిని స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తితో సాగాలని సూచించారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య విజయలక్ష్మి మాట్లాడుతూ త్వరలో కేంద్రం ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లు, సదస్సులు, సర్టిఫికేట్ కోర్సులను నిర్వహిస్తామన్నారు. దేశంలో 8 శాతం ఉన్న ఆదివాసీలకు ఉపయుక్తంగా కేంద్రం పనిచేస్తుందన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ గిరిజనుల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి అల్లూరి ఎనలేని సేవలు అందించారాన్నారు. ప్రభావవంతమైన భావ ప్రకటన చేయడంలో ఆయన దిట్టగా నిలుస్తారన్నారు. దార్శనికత కలిగిన నాయకుడిగా, పోరాట యోధునిగా అల్లూరి నిలుస్తారన్నారు. విశ్రాంత ఏసిపి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా విద్య, మహిళా సాధికారతకు అల్లూరి సీతారామరాజు చేసిన సేవలను వివరించారు. అల్లూరి ఆశయ సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లూరి పోరాటపటిమ స్ఫూర్తిదాయకం
## కాకినాడ జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి



కాకినాడః విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్య సాహసాలు, త్యాగనిరతి యువతకు స్ఫూర్తిదాయక ఆదర్శాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి తెలిపారు. గురువారం అల్లూరి సీతారామరాజు 122వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వీటిలో భాగంగా ఉదయం స్థానిక నాగమల్లి తోట జంక్షన్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఆయన పూల మాలలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే హాజరైన విద్యార్థులకు చాక్లెట్లు పంచి, స్ఫూర్తి దాయకమైన అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా చదవాలని కోరారు. పరాయి పాలకుల దోపిడీ, దమనకాండల నుండి విముక్తి కొరకు గిరిజనులను చైతన్యపరచి అల్లూరి సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో అపూర్వ ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. అమర వీరుడు సీతారామరాజుతో తూర్పు గోదావరి జిల్లాకు విడదీయని అనుబంధం ఉందని, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరంలో ఆయన నడయాడిన ప్రాంతాలను భావి తరాలకు స్ఫూర్తిదాయకమైన చారిత్రిక ప్రదేశాలుగా ప్రతి ఒక్కరూ పరిరక్షించు కోవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, కాకినాడ ఆర్డిఓ బి.రాజకుమారి, సెట్రాజ్ సిఈఓ ఎస్.మల్లిబాబు, సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, పలువులు జిల్లా అధికారులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు అలంకరించి అంజలి ఘటించారు.

***రక్తదాన శిబిరం ప్రారంభం***

అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను పురస్కరించి క్షత్రియ పరిషత్, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్ లోని క్షత్రియ కళాపరిషత్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం అందించిన దాతలను జిల్లా కలెక్టర్ అభినందించారు. అలాగే రోటరీ గోల్డెన్ జూబ్లీ బ్లడ్ బ్యాంక్ నిర్వహణ, చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన రోటరీ క్లబ్ సబ్యులను అడిగి తెలుసుకున్నారు. శిబిరాన్ని దాతలు 150 యూనిట్ల రక్తాన్ని రక్తనిధికి అందించారు.

ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ అధ్యక్షులు డి.ఎ.ఎన్.వర్మ, కార్యదర్శి కె.నారాయణరాజు, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు, రోటరీ గోల్టెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డా.వి.ఎన్.సతీష్, కార్యదర్శి అజైరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ టి.వి.బాలకృష్ణ, సభ్యులు డా.వాడ్రేవు రవి, డా.అశోక్ రాజు, డా.కిరణ్ వర్మ, డా.ఎ.వి.రామారావు, పిఆర్‌ఓ యాతగిరి పరశురామ్, రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ పెదగాడి వెంకటరమణ, వైద్యాధికారి డా.పి.కామరాజు, సెక్రటరి ధనసాగర్ ప్రసాద్, మాజీ శాసన సభ్యులు దాట్ల బుచ్చిరాజు, మాజీ ఈబిసి కార్పొరేషన్ చైర్మన్ చైతన్యరాజు తదితరులు పాల్గొన్నారు.

***కలక్టరేట్‌లో అల్లూరి జయంతి వేడుకలు***

అల్లూరి సీతారామరాజు 122వ జయంతి వేడుక పురస్కరించి అధికారిక వేడకలను కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ మురళీధరరెడ్డి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్‌ఓ ఎం.వి.గోవిందరాజులు, సెక్షన్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## గీతం వైద్యకళాశాలలో అనాటమిస్ట్‌ల ప్రాంతీయ సమావేశాలు

సాగర్‌నగర్ః ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన దాదాపు రెండు వందల మంది అనాటమి వైద్య నిపుణులు హాజరయ్యే18వ ప్రాంతీయ అనాటమిస్ట్‌ల సమావేశాలు జులై 5,6 తేదీలలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్ ) వైద్య కళాశాలలో జరుగనున్నాయని నిర్వహక కార్యదర్శి డాక్టర్ వి.హిమబిందు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వైద్య నిపుణులు ఈ సమావేశాలలో వివిధ అంశాలపై 50కి పైగా పరిశోధనా పత్రాలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. నాలుగు అతిధి ప్రసంగాలను ఈ సమావేశాలలో భాగంగా ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఎన్‌టిఆర్ ఆరోగ్య వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ సి,వి,రావు ముఖ్యఅతిదిగా హాజరై ఈ సమావేశాలను ప్రారంభిస్తారని తెలిపారు.

## ఘనంగా ఎస్.వి,రంగారావు 101వ జన్మధిన వేడుకలు



అమలాపురం : సినీ రంగంలో తనదైన ప్రత్యక ముద్రతో నటనకేనిర్వచనంగా ప్రతీపాత్రలోను ఆపాత్రకే వన్నేతెచ్చిన మహానటుడు,విశ్వనట చక్రవర్తి ఎస్.వి.రంగారావు అని ప్రముఖకవి,తెలుగు పండితుడు నల్లా నరసింహమూర్తి అన్నారు.బుధవారం అమలాపురం పట్టణ చేతివృత్తుల సంఘం ఆధ్వర్యాన స్థానిక ఎస్.కె.బి.ఆర్.కళాశాల వద్దగల సంఘ కార్యాలయంలో మహానటుడు ఎస్.వి.రంగారావు జయంతిసభ జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా నరసింహమూర్తి విచ్చేసి ప్రసంగించారు. సభకు సంఘ అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి మాట్లాడతూ వెండి తెరరారాజు ఎస్.వి.రంగారావుఅని ,తెలుగుతల్లి ముద్దుబిడ్డ అని అన్నారు.ఆయన నటించిన నర్తనశాల, మాయాబజార్, పాతాళభైరవి, తాతామనవడు,వంటి పౌరనిక జానపధ,సాంఘీక, ఆధ్యాత్మిక చిత్రాలో ప్రతీ పాత్రలోను జీవించారని ఆయన అన్నారు.రంగారావు జీవితాన్ని స్ఫూర్తిగా స్వీకరించి ముందుకు యువత నడవాలని ఆయన అభిప్రాయంవ్యక్తం చేసారు.రంగారావు చిత్ర పఠానికి వర్ధమాననటుడు దామిశెట్టి సత్యనారాయణ,చిక్కాల రవిశంకర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అమలాపురం పట్టణంలో సాంస్కృతిక కళాకేంద్ర ఏర్పాటు చేయాలని పట్టణ చేతివృత్తుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది.కార్యక్రమంలో సంగ ప్రదాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకరం,దామిశెట్టి సత్యనారాయణ,చిక్కాల రవిశంకర్,గుర్రం రాజారమేష్,పాలమూరి రామకృష్ణ,కోకా కృష్ణ గోపాలం,దంగేటి రామకృష్ణ,మోర్తా శ్యాం పాల్గొన్నారు.

## బార్యాబాధితుడి హత్య కేసులో హంతకులను కఠినంగా శిక్షించాలి

అమలాపురం : భార్యాబాధితుడు వెలగల పట్టాభి రామా రెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలని భార్యాబాధితుల సంఘం జిల్లా అధ్యక్షుడు జంగా రాజేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్తాబత్తుల శ్రీనివాస్ అన్నారు. విభేదాల నేపథ్యం లో కుటుంబానికి దూరంగా ఉంటున్న పట్టాభిని భార్య, బావమరిది, ఇద్దరు కుమారులు కలిసి రాజమండ్రి హుకుంపేటలో ఈ నెల ఒకటవ తేదీ అర్ధరాత్రి హత్య చేసారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కుటుంబ విలువలు పడిపోవడంతో పాటు, భార్యా బాధితులపై వేధింపులు ఎక్కువవుతున్నాయనడానికి ఈ ఘటన అద్దం పడుతుందన్నారు. వివాహం, కుటుంబ కలహాల చట్టాల్లో మార్పులు రావాలని, భర్తలకు రక్షణ కల్పించాలన్నారు.

## గిరిజనులకు దేవుడు అల్లూరి

మాకవరపాలెంః విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 122వ జయంతి సందర్భంగా బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి నగిశెట్టి గంగబాబు ఆధ్వర్యంలో గురువారం మాకవరపాలెంలో ఘనంగా నిర్వహించారు. మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ఈ సందర్భంగా గంగబాబు మాట్లాడుతూ గిరిజనుల స్థితిగతులను మార్చేందుకు దేశస్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి ప్రాణాలు విడిచిన మహోన్నత వ్యక్తి అల్లూరి అని అన్నారు.

## అన్నవరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



అన్నవరం....తూ.గో.జిల్లా అన్నవరంలో రోడ్లు భద్రతలలో భాగంగా బుధవారం అర్ధ రాత్రి తొండంగి పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాస కుమార్ వివిధ ప్రాంతాల్లో తమ బృందంతో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనం నడిపే ప్రతి ఒక్కరిని ఆపి ప్రభుత్వం నియమించిన డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ తో తనిఖీలు చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా కొంతమంది వాహన దారులు మధ్యం మత్తులో వాహనం నడుపుతుండగా వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.ఇందులో భాగంగా ఒక ఆటో డ్రైవర్ మధ్యం సేవించి ప్రయాణికులతో వాహనం నడుపుతు శరవేగంగా వస్తుండగా పోలీసులు ఆటోను ఆపి కేసు నమోదు చేశారు.ఆటోలో ఉన్న ప్రయాణికులను వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సై శ్రీనివాస్ కుమార్ వారిని వారివారి గమ్య స్థానానికి చేరే విధంగా తగు ఏర్పాట్లు చేశారు.ఈ తనిఖీల్లో మొత్తం ఎనిమిది కేసులు నమోదు అయినట్టు తొండంగి ఎస్సై శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

## జెడ్పీ హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఏవియస్.రెడ్డి



అన్నవరం..... తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుని పోస్టు ఈ నెల ఒకటవ తేదీ నుండి ఖాళీగా ఉండడంతో ఈ నెల మూడవ తేదీన ప్రమోషన్ ల కౌన్సిలింగ్ లో జరిగిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జాబితాలో పెరుమాళ్ళపురం హైస్కూల్ నందు పనిచేయుచున్న అనిశెట్టి.వెంకట సుబ్బారెడ్డి పదోన్నతి పొంది గురువారం స్దానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు రవి మాష్టారు నుండి చార్జి తీసుకొని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాష్టారు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న పాఠశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థుల సహయ సకారములతో పాఠశాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## అన్నవరం లాడ్జీల పై నిఘా పెట్టిన ఎస్సై శ్రీనివాస్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రం అన్నవరం గ్రామంలో ఉన్న లాడ్జిల పై ప్రత్యేక దృష్టి పెట్టిన తొండంగి ఎస్సై శ్రీనివాస్ కుమార్.గురువారం సాయంత్రం అన్నవరం లో తొండంగి పరిధిలో ఉన్న సత్యదేవ రెసిడెన్సీ శేషాద్రి సదన్,గురుదత్త తో పాటు పలు లాడ్జిలు తనిఖీలు చేశారు.లాడ్జీల యాజమాన్యంతో ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ లాడ్జీల్లోకి దిగే ప్రతి ఒక్కరి దగ్గర ఆధార్ కార్డ్ ఐడి ప్రూఫ్ నమోదు చేసి ఫోన్ నెంబర్ తో సహా పూర్తి స్థాయిలో రికార్డ్ నమోదు చేసుకోవాలని అన్నారు.లాడ్జీలలో సరైన రికార్డ్ లేనిచో లాడ్జీ ఓనర్ల పై చర్యలు తీసుకుంటామని తొండంగి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ తనిఖీల్లో ట్రైనింగ్ ఎస్ఐ లత తో పాటు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలు

ములగాడ: స్వాతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు 122 వ జయంతి వేడుకలు గురువారం జీవీఎంసీ 47 వార్డు పరిధిలోగల గాజువాక డిపో వద్ద బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ పోలిమేర శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ బ్రిటీషువారిని గడగడలాడించిన మన దేశానికి స్వతంత్రం తెచ్చిన సమరయోధుడని ఆయన ధైర్యసాహసాలను మరువలేనివని ఆయన అడుగు జాడల్లో యువత స్ఫూర్తిగా తీసుకొని రావాలని ఆయన అన్నారు అదేవిధంగా 49వ పరిధిలోగల అల్లూరి సీతారామ రాజు కాలనీలో

సిపిఐ నాయకులు కే సత్య ఆంజనేయ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మచ్చ వైస్ ప్రెసిడెంట్ విజయబాబు విశాల్ బాబు మరియు సిపిఐ నాయకులు సిపిఐ నగర కార్యదర్శి గుడాల రాంబాబు నూనెలు సూరిబాబు త్రినాధ రావు అప్పల రెడ్డి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అల్లూరి 122 వ జయంతి వేడుకలు

### ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా పాండ్రంగి, నందనవనం అభివృద్ది - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు







విశాఖపట్నం : మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు స్మృత్యర్థం వారి జన్మస్థలమైన పాండ్రంగి, సమాధి ప్రాంతమైన కె.డి. పేటలోని నందనవనాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శ్రీ అల్లూరి సీతారామరాజు 122 వ జయంతి సందర్భంగా విశాఖ బీచ్ రోడ్డులోను మరియు జన్మస్థలమైన పాండ్రంగిలోగల ఆయన విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విదేశీ పాలకుల నుండి దేశానికి విముక్తి కలిగించేందుకు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు నిరక్షరాశ్యులైన గిరిజనుల సహకారంతో బ్రిటీష్ పాలకుపై జరిపిన సాయుధ పోరాటాలు, గెరిల్లా యుద్ధాల్లో చూపిన పోరాటపటిమ, ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు భవిష్యత్తు తరాలకు తెలియజెప్పాల్సిన బాధ్యత ఎంతో ఉందన్నారు. అందుకే ఆ విప్లవ వీరుడు జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ఘనంగా జరుపుకొనేందుకు ప్రభుత్వం రూ.10 లక్షలను కేటాయించిందన్నారు. ఆ మహనీయుడు జన్మించిన పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామాన్ని మరియు సమాధి చేయబడిన నందనవనాన్ని ప్రముఖ పర్యాట ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం రూ.2 కోట్లను మంజూరు చేసిందన్నారు. రూ.50 లక్షలతో నందన వనాన్ని అభివృద్ధి పరుస్తామని, పాండ్రంగిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.

అదే విధంగా టెంపుల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా పద్మనాభంలో నున్న అనంత పద్మనాభ స్వామి దేవాలయాన్ని, సింహాచల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయాన్ని అభివృద్ధిపరుస్తామన్నారు. పద్మనాభం, కృష్ణాపురం, బి.తాళ్లవలస గ్రామాల్లోని ఇనాం భూముల సమస్యను పరిష్కరించి నిరు పేదలకు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. పద్మనాభంలో మహిళా జూనియర్ కళాశాలను ఏర్పాటుచేస్తామన్నారు. పద్మనాభంలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నాయని, వాటిలో పరిశ్రమలను ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గోస్తనీ నీరు వృదాగా సముద్రంలో కలిసిపోతున్నదని, ఆ నీరును సద్వినియోగం చేస్తుకొనేందుకు పద్మనాభం, భీమిలి ప్రాంతాల్లో రెండు చెక్ డ్యామ్లను నిర్మిస్తామన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గోతులను నిర్మించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆగస్టు 1 వ తేదీ నుండి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు అందరూ సద్వినియోగంచేస్తుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్ చైర్ పెర్సన్ లాలం భవానీ భాస్కర్ మాట్లాడుతూ సాయుధ పోరాటాలు, గెరిల్లా యుద్ధాలతో బ్రిటీష్ పాలకలను గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దేశ స్వాతంత్య్ర సాదనకు తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించారన్నారు. అటు వంటి మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం ఎంతో అభినందనీయమన్నారు.

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు స్మృత్యర్థం వారు జన్మించిన పాండ్రంగి గ్రామాన్ని, సమాధి చేయబడిన నందన వనం ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక స్థలాలు అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు.



జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ విదేశీ పాలకుల నుండి దేశానికి విముక్తి కలిగించేందుకు అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్యసాహసాలను, నాయకత్వ లక్షణాలను భవిష్యత్ తరాలకు తెలియజెప్పేందుకు పాండ్రంగిని, నందన వనాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లను మంజూరు చేసిందన్నారు. త్వరలోనే పనులను ప్రారంభించి ప్రముఖ పర్యాట కేంద్రాలుగా వాటిని తీర్చిదిద్దుతామన్నారు.

ఈ జయంతి వేడుకల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు కుటుంబ సభ్యులను, స్వాతంత్ర్య సమరయోధుడు దండుపల్లి గోవిందరావును మంత్రి ఈ సందర్భంగా సన్మానించారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా బడి పిల్లలకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచి విద్యార్థులకు మంత్రి జ్ఞాపికలు అందజేశారు. జిల్లా పరిషత్ పాలక మండలి గడువు నేటితో ముగియనున్న సందర్భంగా జల్లాపరిషత్ చైర్ పెర్సన్ లాలం భవానీ భాస్కరను మంత్రి సన్మానించారు, ఘనంగా ఆమెకు వీడ్కోలు పలికారు.

ఈ కార్యక్రమంలో యలమంచలి శాసన సభ్యులు యు.వి. రమణమూర్తిరాజు, పర్యాటక శాఖ ఆర్.డి. రాధాకృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి పూర్ణిమాదేవి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. రమణమూర్తి , ఉత్తర నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త కేకే రాజు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం విలువిద్యలో నైపుణ్యం ప్రదర్శించిన బాలురకు బహుమతులు అందజేశారు.





## ఘనంగా అల్లూరి విగ్రహ ప్రతిష్ట



భీమునిపట్నం : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 122 వ జయంతిని సంగివలస లో గల హాసిని ఎస్టేట్స్ వారి ప్రభావతి గార్డెన్స్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహాన్ని ప్రభావతి గార్డెన్స్ లో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా హాసిని ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వర్మ రాజు మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు యువత కి మార్గదర్శకులని, పీడిత ప్రజల కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి తన ప్రాణత్యాగం చేసారని అన్నారు. తమ లేఔట్ లోని ఈ పార్క్ కి అల్లూరి సీతారామరాజు పార్క్ గా నామకరణం చేస్తున్నట్టు గా ప్రకటించారు. అంతే కాకుండా గురువారం తమ ఆధ్వర్యంలో అవంతి యువ సేవా సంఘం ప్రారంభిస్తున్నట్టు గా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భీమిలి మాజీ మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ బోండా నరసింహ మూర్తి మాట్లాడుతూ ఈ విగ్రహావిష్కరణ చేయడం తన పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. వైసీపీ సీనియర్ నాయకులు మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జన్మస్థలమైన పాండ్రంగి కి సమీపంలో ఈ విగ్రహం మరియు పార్క్ నెలకొలపినందుకు హాసిని వర్మ రాజు కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ సీనియర్ నాయకులు ఎస్. కరుణాకరరెడ్డి , జగ్గుపిల్లి ప్రసాద్,జీరు వెంకటరెడ్డి, జి. వి.రమణ పాల్గొని అల్లూరి కి నివాళులు అర్పిస్తూ ఆయన జ్ఞాపకార్థం మొక్కలు నాటారు. హాసిని ఎస్టేట్స్ సీఈఓ డి.వి.ఎస్.ఎస్.వర్మ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తాళ్ళవలస మాజీ సర్పంచ్ రమణ, వైసీపీ యువ నాయకులు వంశీ, సాయి, హాసిని ఎస్టేట్స్ డైరెక్టర్స్ సూర్య శ్రీనివాస్, తిరుపతిరావు,మంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులుకు జైలుశిక్ష

పరవాడ: పరవాడ మండలములో మద్యం తాగి వాహనాలు నడిపి దొరికిన వారికి 20,500 జరిమానతో పాటు జైలుశిక్ష విదించందనీ ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.అయిన తెలిపిన వివరాలు ప్రకారము జార్ఖండ్ కు చెందిన ఒరన్ లారీ డ్రైవర్ కు పదిరోజులుజైలు రెండువేలు రూపాయాలు అపరాదరుసుము విదించందనీ, అముదాలవలస కుచెందిన కె.ప్రసాద్ వైన్ డ్రైవర్ కుమూడురోజులు జైలు 2000అపరాద రుసుము ,పాడేరుకు చెందిన డి.పైడిరాజుకు రెండురోజులు జైలు,2000అపరాదరుసుము, నర్సాపురానికి చెందిన యస్ .నాగసతేష్ టాటా ఎసి డ్రైవర్ కు రెండురోజులు జైలు, 2000అపరాదరుసుము, మద్యప్రదేశ్ కు చెందిన బనబాల్ వ్యాన్ డ్రైవర్ కు రెండురోజులు జైలు,2000అపరాదరుసుము, పెదగంట్యాడకు చెందిన ఎమ్ .ఈశ్వరావు కారు డ్రైవర్ కు 2000అపరాదరుసుము, రెండురోజులు జైలుశిక్ష,పరవాడకు చెందిన రెడ్డి ఎర్నియుడు అటో డ్రైవర్ కుఒకరోజు జైలు ,1500అపరాదరుసుముమరియు టూవీలర్ నడుపుతున్న పదిమందికి 9000అపరాదరుసుము విదించిందనీ ఎస్ ఐ రామకృష్ణతెలిపారు.

## గ్రామస్థాయి నుండి బిజెపిని బలోపేతం చేయాలి



అచ్యుతాపురం : గ్రామస్థాయి నుండి బిజెపి ని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు అన్నారు . గురువారం ఆయన పార్టీ నాయకులు , కార్యకర్తలతో ఎర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు . కేంద్ర ప్రభుత్వ పతకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. జూలై 6 నుండి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజాన రాజు , పల్లి రాజుబబు , మేరుగు కాసుబాబు ,శ్రీను ,సత్తిబాబు ,దేశంశెట్టి నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు .



*విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో జగన్నాథుని రథోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కోలా గురువులు మరియు విశాఖ నగర యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ*

## ఘాట్ రోడ్ విస్తరణపనులలో రక్షణ చర్యలు చేపట్టాలంటున్న భక్తులు



సింహాచలం : శ్రీ వరాహాలక్ష్మీనారసింహస్వామి వారి దేవస్థానం వారు ఇటీవల వ్యూ పాయింట్ వద్ద చేపట్టిన రోడ్ విస్తరణ పనులలో భాగంగా కొండను బాంబులతో పేల్చి తొలిగిస్తున్నారు కాని తదనంతరం తీసుకోవాల్సిన రక్షణచర్యలు చేపట్టకపోవడంతో ఆదారివెంట వెళ్తున్న భక్తులు పనులు జరుగుతున్న ప్రాంతం వైపు నుంచి వెళ్లేందుకు భయపడుతున్నారు .అందుకు ప్రధాన కారణం సాయంత్రం 6తరువాత వాహనాలు దర్శములు ఆపివేసి బాంబులు అమర్చి కొండను బ్రద్దలు కొడుతున్నారు ఉదయం లోపు క్రిందపడిన బండరాళ్లను తొలిగించి వాహనాలను అనుమతిస్తున్నారు క్రిందపడిన రాళ్లను తొలిగిస్తున్నారుగాని కొన్ని పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న బండరాళ్లు ఏమాత్రం చినుకుపడిన క్రిందకు జారీ భక్తులు వాహనాలపై పడి ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయి ఇప్పటికే మొన్నటి పనుల్లో రక్షణ గోడ పూర్తిగా ధ్వంసం అవడంతో ఇటు బండలు అటులోయ చూసి భక్తులు భయపడుతున్నారు. కనుక బండలు జారిపడకుండా ఐరన్ నెట్ ఉపయోగిస్తే బండరాళ్లు జారిపడే ప్రమాదంనుంచి కొంతవరకు రక్షణ కలుగుతుంది .

అంతేకాకున్న సింహగిరిపై ఉండే దేవస్థానం అంబులెన్సు ను ప్రమాదం సంభవించి రోడ్డుకి అడ్డంగా బండలు పడితే వాహనం క్రిందకు రావటం కుదరదు కనుక సాయంత్రం పనులు ప్రారంభానికి ముందే వాహనాన్ని మలుపుకు ముందరే సిద్ధంగా ఉంటే ఏదైన ప్రమాదం జరిగిన గాయపడ్డ వారిని హాస్పిటల్ కి తరలించడానికి ప్రాణాలు కాపాడటానికి అనువుగా ఉంటుందని అప్పన్న భక్తులు కోరుతున్నారు

## దుర్వినియోగాన్ని ఎట్టి పరిస్థితులలో సహించం

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా



అమరావతి: ప్రభుత్వం నుండి మైనారిటీల సంక్షేమానికి మంజూరయ్యే నిధులు, మతగురువులు అలీం, మౌజన్లకు ఇచ్చేగౌరవవేతనాలతో సహా వారికి సక్రమంగా చేరాల్సిందేనని దుర్వినియోగం తమ ప్రభుత్వం ఎట్టి పరిస్తితులలో సహించదని అన్నారు

అంతేకాక రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీల విద్య బలోపేతం చేసేందుకు కృషి చేయుచున్నామని అన్నారు. రాజనరాజ్యంలో మైనారిటీలకుసమున్నతి స్థానం లభిస్తుందని అన్నారు

తమ ప్రభుత్వం పేదల , బడుగు, మైనారిటీల పక్షపాతి అని అన్నారు

# ఇంజనీరింగ్‌లో మొదటి ఏడాది అత్యంత కీలకం

## గీతం ప్లేస్‌మెంట్ అధికారి కమాండర్ గురుమూర్తి



సాగర్‌నగర్ : ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్యాన్ని సాధించాలంటే మొదటి ఏడాది అత్యంత కీలకమైనదిగా భావించి అధ్యయనం చేయాలని అప్పుడే విజయాలు సాధ్యపడతాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ అధికారి కమాండర్ గురుమూర్తి గంగాధరన్ పేర్కొన్నారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నిర్వహిస్తున్న అవగాహనా తరగతులలో గురువారం ఆయన ప్రసంగించారు.

సాంకేతిక విద్యలో వృత్తి నైపుణ్యం సాధించాలంటే ప్రతి విషయాన్ని శోధన దృష్టితో అధ్యయనం చేయాలని, తరగతి గదిలో, బయట హుందాగా ప్రవర్తించాలని సూచించారు. తాము చదివే ఇంజనీరింగ్ బ్రాంచితో ఉద్యోగ నియామకాలు చేపట్టే కంపెనీలు, వాటి నేపథ్యం వంటి అంశాలను అవగాహన చేసుకోవాలన్నారు. మైక్రోసాఫ్ట్, టిసిఎస్, డెల్లాయిట్, హెచ్‌సిఎల్ వంటి దిగ్గజ కంపెనీలు గీతంలో ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. భావప్రకటనా సామర్థ్యం పెరగాలంటే గ్రూప్ డిస్కషన్స్‌లో పాల్గొనడం, విశ్వవిద్యాలయంలోని గ్రంధాలయాన్ని ఉపయోగించుకోవడం చేయాలని సూచించారు. చురుకుగా ఉన్నత వ్యక్తిత్వంతో ఉండే విద్యార్థులకు అవకాశం ఇవ్వడానికి కంపెనీలు ఆసక్తి చూపుతాయన్నారు.ఏటా గీతం విశాఖ ప్రాంగణం నుంచి రెండు వేల మందికి పైగా విద్యార్థులు ప్రాంగణ నియామకాలకు ఎంపిక అవుతున్నారని తెలిపారు.విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

గీతం సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్స్ (క్యాట్స్) విభాగం అధికారి రమణ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా జి.లెర్న్, జి-పే, జి-పేరెంట్ వంటి సాఫ్ట్ వేర్‌లు రూపొందించామన్నారు.ప్రతి విద్యార్థికి స్మార్ట్ కార్డు ఇవ్వడం వెనక ఉద్దేశ్యం గీతం ప్రాంగణాన్ని హైటెక్ గా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యం అని తెలిపారు.

కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్ మాట్లాడుతూ మరో రెండు రోజుల పాటు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తామన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సుభద్రా జగన్నాథస్వామిని

# దర్శించుకున్న మంత్రి అవంతి

భీమునిపట్నం : శ్రీ శ్రీ శ్రీ సుభద్రా జగన్నాథ స్వామి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా గురువారం తొలి రధాయాత్ర కు పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజర య్యారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ వంశపారంపర్యం ప్రధాన అర్చకులు రొంపిచర్ల సింగరాచార్యులు పూర్ణకుంభంతో ఆహ్వానిం చారు. అనంతరం మంత్రి స్వామి వారిని దర్శించుకున్నారు. తరువాత రధంను కొంతవరకూ భక్తిప్రపత్తులతో లాగారు. ఆయన ముందుగా



అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా బీచ్‌లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యల మంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి వెంకట రమణ మూర్తి రాజు (కన్నబాబు), వైకాపా నాయకులు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి,



కరుణాకర్ రెడ్డి, బాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, జీరు వెంకటరెడ్డి, వాసుపల్లి కొండబాబు, అల్లిపిల్లి నరసింగరావు, ప్రకాష్ చెల్లూరి గౌరినాయుడు, రాజాసాగి అప్పలనరసింహ రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు నగరంలో భక్తిశ్రద్ధలతో జగన్నాధుని రథోత్సవం





ఉక్కునగరంః విశాఖ స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో భక్తిశ్రద్ధలతో జగన్నాధునికి రథయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉక్కునగరవాసులు ఎంతో భక్తితో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రథమును బంగారు చీపురుతో ఊడ్చారు. జగన్నాధుడు, బలభద్రుడు మరియు దేవి సుభద్రల పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. స్టీల్‌ప్లాంట్ సిఎండి పికె రథ్, తదితరులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే

# చట్టపరమైన చర్యలు తప్పవు

## విశాఖ ఎస్పీ అట్టాడ బాబూజీ



విశాఖపట్నంః జిల్లా ఎస్.పి., అట్టాడ బాబూజీ ., విశాఖపట్నం జిల్లాలో జూదం, గుండాటలు, కోడి పందేలు లాంటి అంసాఘిక కార్యక్రమాలను నిర్వహించే వ్యక్తులు, సంస్థలు, ఇళ్ళు, క్లబ్బులు, బహిరంగ ప్రదేశాలు, తోటలు మొదలైన ప్రదేశాలలో నిర్వహించే వ్యక్తులలో కొంతమందికి స్థానిక పోలీసు స్టేషన్లలో కౌన్సిలింగ్‌ను నిర్వహించామని మరి కొందరిపై కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు.

అయినా తమ ప్రవర్తన మార్చుకోకుండా ఇదే విధమైన అంసాఘిక కార్యక్రమాలను ఎవరైన జిల్లా పరిధిలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను పాల్పడినట్లు అయితే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అంతేకాకుండా వారిపై బైండోవర్ కేసులు, సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని అన్నారు. అలాగే వ్యక్తుల మరియు సంస్థల ఆస్తులను చట్ట పరంగా జప్తు చేస్తామని అన్నారు. ఇలాంటి వారికి ప్రజలు సహరించకూడదని వారి గురించి పోలీసులకు సమాచారం ఈ క్రింది ఫోన్ నెంబర్లకు గాని వాట్సప్‌కు గాని, స్థానిక పోలీసు స్టేషన్లకు గాని లేదా నేరుగా గాని జిల్లా పోలీసు కార్యాలయములో తెలియజేయవచ్చని. ఇలాంటి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. వాట్సప్ నెంబరు - 8142003339కు వివరాలు అందించాలన్నారు లేదా జిల్లా పోలీసు కార్యాలయము, విశాఖపట్నం వారికి డయల్ 100 నెం.కు తెలియజేయాలని పేర్కొన్నారు.

# గాలిమాటలు నమ్మి విమర్శలు చేయొద్దు

## ఎమ్మెల్సీ నారా లోకేశ్

అమరావతి: ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల శిక్షణా తరగతుల ప్రారంభం సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబుపై సీఎం జగన్ యథాతథంగా బురదజల్లే ప్రయత్నం చేశారని ఎమ్మెల్సీ నారా లోకేశ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ట్విటర్‌లో ఘాటుగా స్పందించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు అసెంబ్లీలో జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. నాకు అబద్ధాలు చెప్పడం అలవాటే అని చంద్రబాబు ఒప్పు కున్నట్టు శిక్షణా తరగతుల్లో జగన్ వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. చంద్రబాబుపై జోక్ వేయబోయి.. వైఎస్ హయాంలో ఎల్లంపల్లి ప్రాజెక్టులో జరిగిన రూ.400 కోట్ల అవినీతిని మరోసారి ప్రజలకు గుర్తు చేసినందుకు ధన్యవాదాలు అని లోకేశ్ ఎద్దేవా చేశారు. సీఎం జగన్ ఆనాటి అసెంబ్లీ ప్రొసీడింగ్స్ చదివి వస్తే బాగుండేదని హితవు పలికారు.

అప్పట్లో చంద్రబాబు మాట్లాడింది ఇదిగో అంటూ లోకేశ్ తన ట్విటర్ ఖాతాలో ఫొటోలు షేర్ చేశారు. తెదేపా ఆనాడు ఒక వ్యూహం ప్రకారం వైఎస్ ప్రభుత్వ అవినీతిని బయటపెట్టిందని.. ఆ వ్యూహంలో ఇరుక్కుంది వైఎస్సేనని అన్నారు. దీనికి సంబంధించి పత్రికల్లో వచ్చిన అప్పటి కథనాలను షేర్ చేస్తూ రాజశేఖర్‌రెడ్డి ధనయజ్ఞం గురించి ఎంత గొప్పగా రాశాయో చదివి తరించండంటూ లోకేశ్ ట్విటర్‌లో పేర్కొన్నారు. ఎవరో చెప్పిన గాలి మాటల్ని పట్టుకుని ఆకాశంపై ఉమ్మి వేసే ప్రయత్నం చేయొద్దని హితవు పలికారు.

# పరిష్కారం చేతగాకే టీడీపీపై బురద

గుంటూరు: తాము పాలించిన ఐదేళ్లలో ఒక్కసారి కూడా విత్తనాలు, ఎరువులు సమస్య లేకుండా చూశామని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. రైతులు ఇప్పుడు రోడ్డెక్కడానికి తెదేపాయే కారణమని వైకాపా నాయకులు అంటుండటం విడ్డూరంగా ఉందన్నారు. వైకాపా ఏది చెబితే అది నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదని మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు. అంతకుముందు గుంటూరు పార్టీ కార్యాలయంలో సీనియర్ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. తాము అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో విద్యుత్ కోతలు లేకుండా చేశామని, కానీ, వైకాపా వచ్చిన నెలరోజుల్లో విద్యుత్ కోతలు మళ్లీ ప్రారంభమయ్యాయని విమర్శించారు.

# మధురవాడలో రైల్వే బ్రోకర్ల దందా...

- ఆన్‌లైన్ టికెట్ల పేరుతో ఏజెంట్లు భారీ దోపిడి
- రైల్వే టికెట్లు ముసుగులో అక్రమాలు
- వయోవృద్ధులే వీరి టార్గెట్
- తత్కాల్ టికెట్ల విషయంలో భారీ వసూలు
- రైల్వే ఎక్స్‌టెన్షన్ కౌంటర్‌కి పెరుగుతున్న డిమాండ్
- ఏజెంట్ల మోసాలను అరికట్టాలని ప్రయాణికుల డిమాండ్
- జిల్లా మంత్రి అవంతి అడ్డలో అరాచకం
- ప్రజా సమస్యలు గుర్తించాలని మంత్రికి వినతి




మధురవాడః మధ్యతరగతి ప్రజలు సుదీర్ఘ ప్రయాణాలకు ఎంచుకొనే ఏకైక మార్గం రైలు ప్రయాణం, ఎంత దూరమైనా సురక్షిత ప్రయాణం కోసం ఎక్కువమంది రైలు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. భారత రైల్వే దేశంలో అన్ని దిశలకూ రైలు మార్గం ఏర్పాటు చేయడంతో గణనీయంగా ప్రయాణికుల శాతం పెరిగింది. అందుకు అనుగుణంగా ప్రజల ముందస్తు రిజర్వేషన్లతో నాలుగు నెలల ముందుగానే తమ ప్రయాణాన్ని ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకొని రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా లేక ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా టికెట్లు కొనుగోలు చేసుకుంటున్నారు , కానీ అత్యవసర సమయాల్లో నగరంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్లకు వెళ్ళలేక ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా బుక్ చేసుకోలేక బుకింగ్ ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడే అసలు దందాకు తెరలేస్తుంది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా బుకింగ్ చేస్తామని భారీగా వసూళ్లకు ఏజెంట్లు తెగబడుతున్నారు. కొన్ని సందర్భాల్లో వెయిటింగ్ లిస్టు టికెట్లతో మోసాలకు పాల్పడుతున్నరు. మధురవాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో సుమారు 3 లక్షల పైచిలుకు జనాభా ఉన్నా రైల్వే అధికారులు ఒక్క ఎక్సటెన్షన్ కౌంటర్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఏజెంట్ల దందా రోజురోజుకి పెరిగిపోతోంది. దీనితో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో మధురవాడ పోస్ట్ ఆఫీస్‌లో రైల్వే అధికారులు ఎక్సటెన్షన్ కౌంటర్ ఏర్పాటు చేసిన 2018లో తమ సేవలను నిలిపివేశారు. ఇదే అదునుగా టికెట్ ఏజెంట్లు దందా మార్కును యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. 300 రూపాయలు విలువగల తత్కాల్ టికెట్ ను ఏజెంట్లు ఏకంగా 600 నుంచి 800 వరకు వసూలు చేస్తున్నారంటే ఈ దందా ఏ రేంజిలో సాగుతుందో అర్ధమౌతుంది. మే నెలలో పీఎంపాలెంలో నివాసముంటున్న కేదారి నారాయణరావు దంపతులు హైదరాబాద్ వెళ్ళుటకు బుకింగ్ ఏజెంట్ల ద్వారా అధిక మొత్తంలో వెచ్చించి తత్కాల్ టికెట్లు రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణ సమయానికి రద్దు కావడంతో దంపతులు ప్రయాణాన్ని విరమించుకున్నారు. ఇలా ఎంతోమంది ప్రయాణం కొరకు ఏజెంట్లను ఆశ్రయించి మోసపోతూనే ఉన్నారు.

ఇప్పటికైనా రైల్వే అధికారులు మధురవాడ ప్రాంతంలో ఒక ప్రత్యేక ఎక్సటెన్షన్ కౌంటర్‌ను ఏర్పాటు చెయ్యాలన్న డిమాండ్ రోజురోజుకి పెరుగుతుంది. అనేక మార్లు రైల్వే అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులను ఇచ్చినా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా జిల్లా మంత్రి అవంతి వీటిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు,

### నకిలీ ఖాతాలతో తత్కాల్ టికీట్స్ మధురవాడ ప్రాంతమే వేదిక..

రైల్వే తత్కాల్ రిజర్వేషన్ టికెట్లు పేరుతో కొందరు మధ్యవర్తులు ప్రయాణికుల నుంచి 1,000 నుండి 2,000 వరకు స్లీపర్ క్లాస్ టికెట్స్ కోసం అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ జేబులు నింపేసుకుంటున్నారు. మధురవాడ లో కొనసాగుతున్న ఈ దందాపై రైల్వే పోలీసులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో నకిలీ ఖాతాలతో తత్కాల్ టికీట్స్ పేరుతో అడ్డంగా ప్రజల నుంచి దోచేస్తు రైల్వే శాఖకు రావాల్సిన ఆదాయానికి గండికొట్టి ప్రయాణికుల నుంచి అక్రమంగా వసూళ్లు చేస్తున్న వీరిని పోలీసులు ఇప్పటి వరకు గుర్తించుకోకపోవడం గమనార్హం. ఐఆర్‌సీటీసీలో నకిలీ ఖాతాలు సృష్టించి తత్కాల్ టికెట్లు రిజర్వేషన్ చేస్తున్నట్లు నిర్ధారించారు. ఇటువంటి కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాగే నిషేధిత సాఫ్ట్‌వేర్లు ద్వారా అక్రమంగా టికెట్లు తీస్తున్న రైల్వే బ్రోకర్స్‌పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు వేడుకుంటున్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com